

తెలుగుకలం

TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

శుక్రవారం 09-10-2026 సంపుటి : 01 సంచిక : 67 పేజీలు : 4 వెల : రూ 2-00

కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, శ్రీకాకుళం, విజయవాడ, హైదరాబాద్.

ఏపీలో పెట్టుబడులే లక్ష్యం..

ఎంఓయూలను సాకారం చేస్తాం: సీఎం చంద్రబాబు

ఢిల్లీ, అక్టోబర్ 8: ఢిల్లీలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్‌తో కలిసి ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీకి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సీఐఐ సదస్సులో ముఖ్యమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. ఎంఓయూలను సాకారం చేసే అంశంపై ఎక్కువ దృష్టిసారించామని పారిశ్రామికవేత్తలకు వెల్లడించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాలను త్వరలో ప్రారంభించనున్నట్టు స్పష్టం చేశారు. బిల్డ్ ఏపీ నినాదంతో పని చేస్తున్నామని ప్రకటించారు.

ప్రధాని పాత్ర అత్యద్భుతం..

25 ఏళ్లుగా నిరంతరాయ ప్రజాసేవలో ఉన్న ప్రధాని మోదీకి సీఎం శుభాకాంక్షలు తెలిపారు. డిజిటల్ ఇన్‌ఫ్రాను దేశంలో తీసుకురావటంలో ప్రధాని మోదీది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. అత్యద్భుతమైన రోడ్ నెట్‌వర్క్ కలిగిన భారత్ ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. రైల్వే నెట్‌వర్క్‌లోనూ దేశం కీలక స్థానంలో ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే, రోడ్ నెట్‌వర్క్ కలిగి ఉన్న బలమైన దేశాన్ని ప్రధాని తీర్చిదిద్దుతున్నారని వివరించారు. రక్షణ పరంగా అత్యంత భద్రత కలిగిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దడంలో ప్రధాని పాత్ర అత్యద్భుతమని కొనియాడారు.

బిల్డ్ ఏపీ నినాదంతో..

టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో కీలకంగా ఉన్న భారతీయులు ప్రపంచవ్యాప్తంగా వివిధ కంపెనీలకు సారథ్యం వహిస్తున్నారని చంద్రబాబు తెలిపారు. ఏపీకి చేయూత ఇవ్వటంలో కేంద్రం, ప్రధాని మోదీ ముందున్నారని అన్నారు. పోలవరం, అమరావతి రాజధాని ప్రాజెక్టులతో పాటు వేర్వేరు ప్రాజెక్టులకు ఆర్థిక సహకారం అందిస్తున్నారని చెప్పారు. విశాఖ సహా వివిధ ప్రాంతాల్లో సెమీ కండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు



కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. బిల్డ్ ఏపీ అనే నినాదంతో పని చేస్తున్నామని చెప్పారు. ఏపీలో సంపద సృష్టించటంతో పాటు పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. గతేడాది నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో రూ.13.50 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయని.. గడచిన 28 నెలల్లో రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగామని అన్నారు. ఎంఓయూలకు మాత్రమే పరిమితం కావటం లేదని.. వాటిని పెట్టుబడులుగా మలిచేలా కృషి చేస్తున్నామని చెప్పారు.

నదుల అనుసంధానంతో నీటి కొరతే రాదు..

గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, ఆర్సెలార్ మిత్తల్ లాంటి ప్రముఖ కంపెనీలు ఏపీకి వచ్చాయని ముఖ్యమంత్రి అన్నారు. గతేడాది ప్రకటించిన మేరకు పారిశ్రామిక ప్రోత్సాహకాలను నవంబరు 12,13 తేదీల్లో ప్రారంభిస్తామని తెలిపారు. పెట్టుబడులకు అడ్డంకిగా ఉన్న నాలా యాక్టును రద్దు చేసేశామని చెప్పారు. గోదావరి, కృష్ణ, పెన్నా, తుంగభద్ర, కావేరి నదులు కలిస్తే ఏపీ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు నీటి కొరతే రాదని వెల్లడించారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తయారు చేయాలని నిర్దేశించుకున్నామని... సౌత్ ఈస్ట్ ఏషియాకు గేట్ వేగా ఏపీని మార్చటమే లక్ష్యమని స్పష్టం చేశారు. దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ సెంటర్ ఏర్పాటుకు మజగావ్ డాగ్ యార్డ్ లిమిటెడ్ ముందుకు వచ్చిందన్నారు. మచిలీపట్నంలో గోవా షిప్ యార్డు సంస్థ నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు అంగీకరించిందన్నారు. డ్రోన్, ఎలక్ట్రానిక్స్ క్లస్టర్లను కూడా తిరుపతి, లేపాక్షి, కొప్పర్తిలో ఏర్పాటు చేశామని

వాటిని అమలు చేసేందుకు ఏపీ సిద్ధం..

5వ తరం ఫైటర్ జెట్ ప్రాజెక్టును కూడా రక్షణశాఖ రాయలసీమలో ప్రారంభించిందని చంద్రబాబు తెలిపారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీలో ఇప్పటికే 110 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తిపై ఒప్పందాలు కుదిరాయని, గ్రీన్ ఎనర్జీ ట్రాన్స్ మిషన్ కారిడార్ ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రగతిలో ఉపయోగపడే ఏ విధానాన్నైనా తక్షణం అమలు చేయడానికి ఏపీ సిద్ధంగా ఉందని ప్రకటించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను ఏఐ సహా పారిశ్రామిక, వాణిజ్యవేత్తలుగా తయారు చేసేలా పాఠ్యాంశాలను రూపొందిస్తున్నామని తెలిపారు. డ్వాక్రా సంఘాల ఉత్పత్తులను స్వయం బ్రాండ్ పేరుతో అంతర్జాతీయ మార్కెట్లకు ప్రమోట్ చేస్తామన్నారు. డేటా లేక్ లాంటి వ్యవస్థల ద్వారా ఏఐ స్టాక్ లాంటి సాంకేతికతో వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతున్నామని తెలిపారు. జీఎస్టీ పన్నుల వసూళ్లలో ఏఐ స్టాక్ అమలు చేయటం ద్వారా రాష్ట్రానికి ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు.

బ్లూ ఎకానమీలో ఏపీ కీలకం..

వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగాల్లో ఉన్న అపారమై అవకాశాలను అందిపుచ్చుకునేలా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. బ్లూ ఎకానమీలో ఏపీ కీలకంగా ఉందని.. అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఆపరేషన్స్ వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి మొదలవుతాయన్నారు. అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ద్వారా వివిధ రంగాల్లో నాయకత్వాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విశాఖ లాంటి డెస్టినేషన్లకు చేరుకునేలా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చిందన్నారు. బాపట్ల లాంటి అద్భుతమైన తీర ప్రాంతాలు ఏపీలో అందుబాటులో ఉన్నాయన్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సుల నిర్వహణ కోసం కేంద్రం అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సీఎం చంద్రబాబు భేటీ.. చర్చించిన అంశాలివే



ఢిల్లీ, అక్టోబర్ 8: రెండు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీ వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వివిధ అంశాలపై చర్చించారు. దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించిన వివిధ అంశాలపై చర్చ జరిగింది. గోదావరి-కావేరి నదుల అనుసంధానం గురించి దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించామని.. దీన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు చొరవ తీసుకోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

నెల్లూరులో 15 ప్రభుత్వ హైస్కూళ్ల ఆధునికీకరణ: మంత్రి నారాయణ

నెల్లూరు, అక్టోబర్ 8: గొడ్డలి ప్రభుత్వం మూసేసిన వీఆర్సీ ఆధునికీకరణలో విద్యా యజ్ఞం ప్రారంభించానని మంత్రి నారాయణ అన్నారు. అదే స్ఫూర్తితో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆర్ఎస్ఆర్ స్కూల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఆర్ఎస్ఆర్ స్కూల్‌లో టీచర్స్, పేరెంట్స్, విద్యాకమిటీ ఆత్మీయ సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మూలాపేటలోని డీఎస్ఆర్ స్కూల్‌ను దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి రాజకోట తరహాలో నిర్మించారన్నారు. దాతల సహకారంతో సిటీలోని మరో 15 ప్రభుత్వ హైస్కూల్స్‌ను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు.



'గుడిసెలో పుట్టాను.. కష్టాల్లో పెరిగాను.. చదువుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డాను. హరనాథపురం నుంచి వీఆర్సీ వరకు కాలినడకన వెళ్లి చదువుకున్న రోజులు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. మా నాన్న ప్రైవేట్ బస్ కండక్టర్‌గా పనిచేసి తెచ్చిన జీతంతోనే కుటుంబం గడిచేది. బాగా చదివి పేదరికాన్ని జయించాలని అప్పుడే నిర్ణయించుకున్నా. అందుకే పేద విద్యార్థులకు విద్య అనే శాశ్వత ఆస్తిని పంచాలని నిర్ణయం తీసుకున్నా' అని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

పేద పిల్లలకు ఉచితంగా నాణ్యమైన విద్య: ప్రశాంతి రెడ్డి

ఆర్ఎస్ఆర్ స్కూల్‌ను ఆధునికీకరించే బాధ్యత వీపీఆర్ ఫౌండేషన్‌కు అప్పగించారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. మంత్రి ఆలోచనలకు అనుగుణంగా స్కూల్‌ను తీర్చిదిద్దామని చెప్పారు. నారాయణ విద్యాసంస్థలకు మించి ప్రభుత్వ స్కూళ్లను అభివృద్ధి చేస్తున్న మంత్రికి అభినందనలు తెలియజేశారు. నారాయణ నెల్లూరులో ఉండటం మన అదృష్టమన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2016లో వీపీఆర్ విద్యని కార్పొరేట్ తరహాలో ప్రారంభించామని.. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తున్నామని ప్రశాంతి రెడ్డి వెల్లడించారు.

మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్‌కు పోటెత్తిన వినతులు..

అమరావతి: మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున ప్రజలు, ఉద్యోగులు, టీడీపీ కార్యకర్తలు హాజరై తమ సమస్యలను విన్నవించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి సమస్యలను లోకేశ్ ఓపికగా విన్నారు. అర్జీలను స్వీకరించిన అనంతరం స్వయంగా వాటిని పరిశీలించారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అర్జీదారులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజాదర్బార్‌లో ప్రధానంగా ఉద్యోగ, విద్య, సంక్షేమం, గ్రామీణ మౌలిక వసతులకు సంబంధించిన పలు సమస్యలు మంత్రి లోకేశ్ దృష్టికి వచ్చాయి. సంక్షేమ, విద్యా సహాయకులకు పదోన్నతి అవకాశాలు కల్పించాలని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖలో పనిచేస్తున్న వారికి ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా బంజారా తండాల్లోని ఆలయాల పూజారులకు నెలకు రూ.15 వేల గౌరవ వేతనం అందించాలని బంజారా ధర్మ రక్షా సమితి ప్రతినిధులు కోరారు. ధూప, దీప, నైవేద్య పథకాన్ని వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. గోపాలమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు గౌరవ వేతనం పెంచాలని పలువురు కోరారు.



గుంటూరు ఛానల్‌ను పర్చూరుకు పొడిగించడం శుభపరిణామం: హోంమంత్రి అనిత



బాపట్ల, అక్టోబర్ 8: గుంటూరు ఛానల్‌ను పర్చూరుకు పొడిగించడం శుభపరిణామమని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. దీని ద్వారా 28 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. పర్చూరు నియోజకవర్గంలో పర్యటించిన హోంమంత్రి.. రూ.75 కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పథకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి చేయడానికి సీఎం 24 గంటల పాటు వని చేస్తున్నారన్నారు. గత గొడ్డలి పార్టీ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటువడిందని విమర్శించారు.చంద్రబాబు ఇచ్చిన డీఎస్సీలోనే తాను కూడా ఉపాధ్యాయురాలిని అయ్యానని హోంమంత్రి అన్నారు. గంజాను తరిమికొట్టాలని ఈగల్ టీంను ఏర్పాటు చేశామన్నారు. చాలా మంది తల్లులు తమ పిల్లలు గంజాయికి అలవాటుపడ్డారని ఫోన్లు చేస్తున్నారని.. వారి కోసం రిహాబిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల భద్రతకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని చెప్పారు.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం: మంత్రి లోకేశ్

అమరావతి, అక్టోబర్ 8: 34 శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని మంత్రి నారా లోకేశ్ మరోసారి స్పష్టం చేశారు. ఈరోజు(గురువారం) మీడియాతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ.. నెల్లూరు మేయర్ అభ్యర్థిని వైసీపీ ప్రకటించిందంటే.. ఎంత అవగాహనారాహిత్యంలో ఉందో అర్థమవుతోందన్నారు. రిజర్వేషన్లు ఖరారు చేయకుండానే అభ్యర్థులను ఎలా ప్రకటిస్తామని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై తాము చాలా స్పష్టంగా ఉన్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముకని చెప్పుకొచ్చారు. సుప్రీంకోర్టులో ఏం జరుగుతుందనేది రేపు(శుక్రవారం) తెలుస్తుందన్నారు.సుప్రీంకోర్టులో నిర్ణయం వెలువడిన వెంటనే షెడ్యూల్ వస్తుందని.. అక్టోబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. స్థానిక ఎన్నికలు పూర్తైన తరువాత నియామక పదవులపై దృష్టి సారిస్తామన్నారు. కార్పొరేషన్ చైర్మన్ల పనితీరును సమీక్షించి రెన్యువల్ విషయం ఆలోచిస్తామని తెలిపారు. ఏదైనా స్థానిక ఎన్నికలు పూర్తైన తరువాతే నియామక పదవుల విషయం గురించి



ఆలోచిస్తామన్నారు. తామైతే ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని.. రిజర్వేషన్లు రొటేషన్ కావాలి కదా అని అన్నారు. తప్పనిసరిగా రిజర్వేషన్లు రొటేషన్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

శుక్రవారం 09-10-2026

ఈసీ వర్సెస్ సుప్రీం

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల వ్యవస్థనే ఇబ్బందుల్లోకి నెట్టారు. ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై దేశంలో ప్రస్తుతం తీవ్రమైన రాజకీయ మరియు న్యాయపరమైన వివాదం నడుస్తోంది. ఆయనకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు, కొంతమంది పౌర సమాజ కార్యకర్తలు ఆరోపణలు గుప్పిస్తుండగా, కోర్టులలో కూడా పిటిషన్లు దాఖలయ్యాయి.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ , సెంట్రలైజ్డ్ సాఫ్ట్‌వేర్ విధానాల వల్ల లక్షలాది మంది అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుండి తొలగించారంటూ ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఎన్నికల సంఘం నిర్ణయాల్లో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, మిగిలిన కమిషనర్ల అభ్యంతరాలను పక్కనబెట్టారని కొందరు మాజీ బ్యూరోక్రాట్లు, కార్యకర్తలు ఆరోపిస్తూ ఆయనకు “పబ్లిక్ ఇంపీచ్‌మెంట్ నోటీస్” పంపేందుకు ప్రయత్నించారు.జ్ఞానేశ్ కుమార్ ను సీఈసీ పదవి నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలంటూ దాఖలైన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత సంస్థ చట్టానికి లోబడే పనిచేస్తుందని కోర్టు వ్యాఖ్యానించింది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎన్నికల సంఘం తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాలను సమీక్షించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది.మరొకవైపు కేంద్ర ఎన్నికల సంఘం తమపై వస్తున్న అంతర్గత విభేదాల వార్తలను ఖండించింది. గత ఏడాది కాలంగా తీసుకున్న నిర్ణయాలన్నీ కమిషనర్లందరి సమ్మతితో ఏకగ్రీవంగానే జరిగాయని స్పష్టం చేసింది.అలాగే పారదర్శకతను పెంచేందుకు వీలుగా సమావేశాల అజెండాలను ముందే వంచుకోవడం, మినిట్స్ విడుదల చేయడం వంటి కొత్త మార్పులను కూడా ఈసీ ప్రకటించింభారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ సాఐఖీ ప్రక్రియలో భాగంగా దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓటర్ల పేర్లను తొలగించడం, ఫారమ్-6 నిబంధనలలో మార్పులు చేయడం వంటి కీలక నిర్ణయాలను మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి లు వ్యతిరేకించినప్పటికీ, జ్ఞానేశ్ కుమార్ ఒంటెత్తు పోకడలతో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. దాదాపు 14 సార్లు సహచర కమిషనర్లు దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు నివేదికలు వెల్లడించాయి. ఫారం 6 వివాదం ముదురుతోంది. ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయాలు ఏకపక్షంగా ఉంటే వాటిని రద్దు చేస్తామని తాజాగా సుప్రీం కోర్టు చేసిన హెచ్చరికలతో ఈసీ చిక్కుల్లో పడింది. ఫారం-6 సవరణలను తాము ఆమోదించలేదని, అవి చట్టవ్యతిరేకంగా ఉంటే రద్దు చేస్తామని నిన్న (సోమవారం) సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఫారం-6ను కొత్త ఓటర్ల నమోదు కోసం వినియోగిస్తారు. అయితే దీనిలో ఏకపక్షంగా సవరణలు చేశారని దేశవ్యాప్తంగా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేవారు ఫారం 6లో.. గత ఎస్ఐఆర్‌లో తమ పేరు/ తల్లిదండ్రుల పేరు/ తాత, నానమ్మల పేరు ఉందా అన్న విషయం తెలపాలంటూ ఈసీ సాఫ్ట్‌వేర్‌లో మార్పు చేశారంటూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై సుప్రీం కోర్టు ఘాటుగా స్పందించింది. ఆ సవరణలను తాము ఆమోదించలేదని స్పష్టం చేసింది.మరోవైపు ఫారం-6 ఎలాంటి సవరణలూ చేయలేదని ఎన్నికల సంఘం కోర్టులో వాదించింది. తాము అదనంగా ఒక డిక్లరేషన్‌ను సమర్పించాలని ఆదేశాలు జారీ చేశామని చెప్పింది. పైగా ఈ మార్పులను బిహార్ ‘సర్’పై ఇచ్చిన మే నెల తీర్పులో సుప్రీం కోర్టు కూడా సమర్థించిందని తెలిపింది.కాగా.. ఈసీఐ అధికారిక పోర్టల్‌లో ఫారం-6కు దరఖాస్తు చేసుకోవాలంటే ఈ అదనపు డిక్లరేషన్ తప్పనిసరిగా జతచేయాలి. ఇందుకోసం ఆ పోర్టల్‌లో ‘ఫిల్ ఫారం-6’, ‘ఫిల్ డిక్లరేషన్’ అని రెండు ఆప్షన్లు ఉంటాయి. ఇప్పుడు దీనిపై వివాదం రాజుకోవడంతో డిక్లరేషన్ ఆప్షన్‌ను ఈసీ తొలగించింది. ఇప్పుడు దీన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది, ఎవరి ఆదేశాలతో ఆ పత్రాన్ని తప్పనిసరి చేశారని ప్రశ్నిస్తోంది. ఈ నేపథ్యంలో ఈసీ పలు న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముంది.ఈ వ్యవహారం అధికార పక్షానికి లబ్ధి చేకూర్చేలా ఉందంటూ కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ సహా ఇండి కూటమి నేతలు ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.అయితే ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం కొట్టిపారేసింది. ఒక బహుళ సభ్యుల కమిషన్‌లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడం సహజమని, అంతిమ నిర్ణయాలు ఏకాభిప్రాయంతోనే జరిగాయని వివరణ ఇచ్చింది. మరో వైపు ఏఐఎంఐఎం ప్రెసిడెంట్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ విషయంపై స్పందించారు. ఫామ్ 7 దరఖాస్తుల పేరుతో ఓట్లు తొలగించాలని చూస్తే పెద్దఎత్తున ఆందోళనలకు దిగుమతామని హెచ్చరించారు. ఫామ్ 7 పేరుతో తప్పుడు దరఖాస్తులు లేదా అప్పీళ్లు సమర్పిస్తే వారిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి” అని కోరారు.ఈ అంశంపై ఎన్నికల సంఘం కూడా స్పందించింది.”ఫామ్ 7 దరఖాస్తుల విషయంలో అనర్హమైనవి సమర్పిస్తే తగిన చర్యలు తీసుకోవాలి” అని తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈవో) సి. సుదర్శన్ రెడ్డి జిల్లాల కలెక్టర్లకు సూచించారు.మరోవైపు, ‘సర్’ ప్రక్రియలో భాగంగా కర్ణాటకలో ఫామ్ 7 కింద దాదాపు నాలుగువేలకు పైగా ఓటర్ల పేర్లు తొలగించారని,వారిలో ఎక్కువ మంది ముస్లిం ఓటర్లు ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది.

రాహుల్, ప్రియాంక అరెస్టులు అప్రజాస్వామికం

ఓట్ల తొలగింపు, SIR అక్రమాలపై ప్రశ్నిస్తే అరెస్టులా?

ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం ఆగదు : జె. లక్ష్మి నరసింహా యాదవ్



నంద్యాల,(తెలుగు కలం) అక్టోబర్ 8:-కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టులను నిరసిస్తూ నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఏఐసీసీ, ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల ఆదేశాల మేరకు పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన ఈ ఆందోళనకు నంద్యాల పార్లమెంట్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, డోన్ అసెంబ్లీ ఇన్‌చార్జి అడ్వకేట్ డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యుడు, కర్నూలు జిల్లా ఇన్‌చార్జి, పాణ్యం అసెంబ్లీ ఇన్‌చార్జి జె. లక్ష్మి నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జె. లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టులు పూర్తిగా అప్రజాస్వామికమని ఆరోపించారు. ఓట్ల తొలగింపు, సాఐఖీ ప్రక్రియలో అక్రమాలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం ప్రతి పౌరుడి హక్కు అని పేర్కొన్నారు.ప్రజల ఓటు హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మహిళా నేతలను సైతం చూడకుండా అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. ప్రతిపక్షం గొంతును నొక్కేందుకు ప్రయత్నించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఓట్ల చోరీపై ప్రధాని మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సాఐఖీ ప్రక్రియ పేరుతో భారీగా ఓట్లు తొలగించారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పనితీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో బాధ్యత వహించాల్సిన అధికారులు సమాధానం చెప్పాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఓటర్ల జాబితాలో భారీగా పేర్లు తొలగించబడ్డాయన్న ఆరోపణలు, మరికొంతమంది ఓటర్ల పేర్ల తొలగింపుపై వ్యక్తమవుతున్న ఆందోళనలపై సమగ్ర విచారణ జరిపించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అర్హులైన ఓటర్లందరి పేర్లను ఓటర్ల జాబితాలో పునరుద్ధరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, డోన్ అసెంబ్లీ ఇన్‌చార్జి డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి, ఆళ్లగడ్డ కాంగ్రెస్ కోఆర్డినేటర్ బరగొడ్ల హుస్సేన్ భాష, నందికొట్కూరు అసెంబ్లీ ఇన్‌చార్జి తేనె నాగరాజు, శ్రీశైలం ఇన్‌చార్జి షేక్ ఇస్మాయిల్, బనగానపల్లి ఇన్‌చార్జి బాల పుల్లయ్య, కోడుమూరు ఇన్‌చార్జి అనంతరత్నం, పాణ్యం 16వ వార్డు ఇన్‌చార్జి రాయలసీమ రజాక్ వలి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగలింగం, డీసీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సంజీవ్ యాదవ్, ప్రధాన కార్యదర్శులు వడ్డే రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు మౌలానా ఖతీబ్, బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు బోయ రమణ, బీసీ జిల్లా అధ్యక్షుడు ఎంపీ మద్దిలేటి, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, యూత్ కాంగ్రెస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మహేంద్ర నాయుడు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు నుంకన్న, డోన్ నియోజకవర్గ సీనియర్ నాయకులు దీవన్న, వీరభద్రుడు, కృష్ణ, రామాంజనేయులు, బేతంచెర్ల మండల అధ్యక్షుడు ధోని రామాంజనేయులు, బేతంచెర్ల పట్టణ అధ్యక్షుడు షా షా వలి, ప్యాపిలి మండల అధ్యక్షుడు మహేంద్ర నాయుడు, డీసీసీ కార్యదర్శులు పి. శివరాం, సి. నాగరాజు, మల్లికార్జున, సోషల్ మీడియా కన్వీనర్ మధు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఉచిత పుస్తకాల పంపిణీపేద విద్యార్థులు

పుస్తకాలను సద్వినియోగం చేసుకుని ఉపకార వేతనాలు సాధించాలి



డోన్ (తెలుగు కలం) అక్టోబర్ 08:-స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) ఉపకార వేతన పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. డోన్ డివిజన్ ఉప విద్యాధికారి వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థినీ, విద్యార్థులకు ఈ పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉచితంగా అందజేస్తున్న పుస్తకాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదవాలని సూచించారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షలో మంచి ఫలితాలు సాధించి ఉపకార వేతనాలను పొందాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఇలాంటి విద్యా సహకారం అందించడం అభినందనీయమన్నారు.జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. మాణిక్యం శెట్టి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, పీడీఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉపకార వేతన పరీక్షలకు సిద్ధమవుతున్న పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఉచితంగా పుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యకు దూరం కాకుండా విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.డోన్ మండల విద్యాధికారి రఘునాయక్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని పరీక్షలకు సన్నద్ధం కావాలని, ప్రతిభను చాటుకుని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి ఓపెన్ కాస్ట్ పరిశీలించిన ప్రొఫెసర్ గంగోపాధ్యాయ

గోదావరిఖని (తెలుగు కలం) అక్టోబర్-8మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో ‘ఫైనల్ మైన్ క్లోజర్’ పనులను పరిశీలించిన ఎఐఐఓ ప్రొఫెసర్ గంగోపాధ్యాయఆర్జీ.ఎ పరిధిలోని మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో చేపడుతున్న తుది గని మూసివేత మరియు భూ పునరుద్ధరణ పనులను ప్రముఖ విద్యాసంస్థ ఎఐఐఓ – ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, శిబ్‌పూర్ (పశ్చిమ బెంగాల్) కు చెందిన సీనియర్ ప్రొఫెసర్ డా. గంగోపాధ్యాయ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం ప్రతి గని మూసివేత పనులను థర్డ్ పార్టీ ఏజెన్సీ ద్వారా తనిఖీ చేయించడం తప్పనిసరి. ఇందులో భాగంగానే ప్రొఫెసర్ గంగోపాధ్యాయ నేతృత్వంలోని బృందం ఈ తనిఖీలు చేపట్టింది. సుమారు 30 సంవత్సరాల పాటు దేశ ఇంధన అవసరాలకు నిరంతరాయంగా బొగ్గును అందించిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో బొగ్గు నిల్వలు పూర్తిగా తరిగిపోవడంతో 2022 సంవత్సరంలో ఉత్పత్తి కార్యకలాపాలను సింగరేణి యాజమాన్యం నిలిపివేసింది. అనంతరం ఆఉఓ మరియు పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా ఈ ప్రాంతాన్ని తిరిగి యథాతథ స్థితికి తీసుకురావడానికి సింగరేణి భారీ పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా గనిలోని ఖాళీ ప్రదేశాన్ని (ఓవర్ బర్డెన్) మట్టితో పూడ్చడం ఉపరితలాన్ని వ్యవసాయానికి అనుకూలంగా చదును చేయడం నీటి నిల్వ మరియు నేల కోతను నివారించే చర్యలను మరియు పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగినది. ప్రొఫెసర్ గంగోపాధ్యాయ మొదట మేడిపల్లి ప్రాంతంలో చేపట్టిన బ్యాక్ ఫిల్లింగ్ పనుల నాణ్యతను, నేల స్థిరత్వాన్ని, నాటిన మొక్కల పెరుగుదలను పరిశీలించారు. గనిని తిరిగి సాధారణ భూమిగా, అటవీ ప్రాంతంగా మార్చే ప్రక్రియ పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం ఆర్జీ.1 జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ లకిడి రమేష్ మేడిపల్లి మైన్ క్లోజర్ పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇప్పటివరకు చేసిన ఖర్చు, భవిష్యత్ నిర్వహణ ప్రణాళికలను ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ.1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్, కొత్తగూడెం రీజియన్ క్వాలిటీ విభాగం జీఎం సుజాయ్ ముజెందార్, యస్. ఓ. టు జియం కె. చంద్రశేఖర్, డిజియం ఫారెస్ట్ కర్ణ, కార్పొరేట్ పర్యావరణ విభాగం మరియు ప్రాజెక్ట్ ప్లానింగ్ విభాగం నుండి అడిషనల్ మేనేజర్లు తిరుపతి, శంకర్, రవీంద్రనాథ్, ఆర్జీ. ఏరియా సర్వే ఆఫీసర్ లక్ష్మి రాజం, పర్యావరణ పరిరక్షణ అధికారి వేణు తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో ఏపీజేపీఎస్ నాయకులకు సన్మానం



హైదరాబాద్ అక్టోబర్08:--హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గురువారం ఆంబిధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి (ఏపీజేపీఎస్) రాష్ట్ర అధ్యక్షులు ముత్యాల శివరామయ్య ఆచారి, కార్యదర్శి విజయ్‌కోశాధికారి జయాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు రంగన్న గౌడ్, పృథ్వి రాజులను పీపుల్ మీడియా పాయింట్ న్యూస్ చానల్ సీఈవో పి. సంపత్ కుమార్ రెడ్డి, శాలువాలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏపీజేపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఏపీజేపీఎస్ కృషి చేస్తున్నదని తెలిపారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఏపీజేపీఎస్ నాయకులను తమను సన్మానించిన పీపుల్ మీడియా పాయింట్ న్యూస్ చానల్ సీఈవో పి. సంపత్ కుమార్ రెడ్డి, రాజారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం భవిష్యత్తులోనూ మరింత చురుకుగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీజేపీఎస్ నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి



శబరి. నంద్యాల (తెలుగుకలం) అక్టోబర్ 08:-విజయవాడలో జరగనున్న దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ 2.0కు ఆహ్వానించేందుకు ఎంపీ శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు ,రాజ్యసభ ఎంపీ సనా సతీష్ బాబుతో కలిసి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ను గురువారం న్యూ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి సాదరంగా ఆహ్వానించడం జరిగిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.బెజవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దివ్య ఆశీస్సులతో విజయవాడ దసరా ఉత్సవాలు వైభవంగా జరగాలని ఆకాంక్షిస్తున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

వైయస్సార్ పార్టీని బలోపేతం చేయాలి



డోన్ (తెలుగు కలం) అక్టోబర్ 08:– స్థానిక ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీని గెలిపించాలని మాజీ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపురం,గుమ్మకొండ, గ్రామాలలో విస్తృతంగా పర్యటించిన వైసిపి నాయకులు గ్రామంలో గల నాయకుల సమన్వయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గుమ్మ కొండ గ్రామంలో మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ కార్యకర్తలకు నాయకులకు గుర్తింపు కార్డులను అందించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో వైసిపి సత్తా చాటేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో వెంకటాపురం వైసిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, నాగిశెట్టి, మల్లంపల్లి రామచంద్రుడు, సోమేష్ యాదవ్, దొరపల్లి చిరంజీవి, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం, లీసర్వే పనుల్లో వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి తెలుగుకలం ప్రతినిధి : రైతుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా రెవెన్యూ యంత్రాంగం పనిచేయాలని, భూ సమస్యల పరిష్కారం మరియు రీసర్వే పనుల్లో వేగం పెంచి, దరఖాస్తుల పరిష్కారంలో 'జీరో పెండెన్సీ' సాధించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. గురువారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్‌లో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన విస్తృత సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 10 ప్రధాన అంశాలపై సమీక్ష నిర్వహిస్తూ, పోర్టింగ్, డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ (ఆఒఖీ), గుడ్ ఫర్ ప్రింటింగ్ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పైప్‌లైన్ పనులు, ఫేజ్–4 జాయింట్ ఒఖఓలు, ఫేజ్–5 గ్రౌండ్ ట్రూతింగ్ పనులను వేగవంతం చేయడంతో పాటు, మిగిలిన ఖాతాలకు రెండవ విడత పాస్ పుస్తకాల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. సాంకేతిక లోపాలు, నెట్‌వర్క్ సిగ్నల్ లేని గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. పరిమితి సమయం (గాఒం) దాటి పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, మ్యుటేషన్లలో జాప్యం వహిస్తే బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సరిహద్దు కొలతలు (ఈ–ఒతినివ), హక్కుల రిజిస్టర్ (ఖీఖీ), రీసర్వే సేవలపై ఎఒఖీ ద్వారా ప్రజల నుంచి వస్తున్న అభిప్రాయాల ఆధారంగా సేవల్లో పారదర్శకతను పెంచాలన్నారు. ఆవఋబితినీని 22ం నిషేధిత జాబితా మరియు చుక్కల భూముల సమస్యలను చట్టబద్ధ నిబంధనల ప్రకారం పరిష్కరించి అర్హులైన రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలపై ఆర్‌డిఓలు, తహశీల్దార్లు ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని, నాణ్యమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. అలాగే కోర్టు కేసులు, చట్టపరమైన అంశాల వివరాలను ఖాఖీఅఓూ, ఖాఒఅఓూ ఆన్‌లైన్ పోర్టల్స్‌లో నిరంతరం అప్‌డేట్ చేయాలని సూచించారు. జాతీయ రహదారుల భూసేకరణ, ఔఱు అవార్డుల మంజూరు, ంఖఎఎఅ పారిశ్రామిక ప్రాజెక్టుల భూకేటాయింపు ప్రక్రియలను వేగవంతం చేసి బాధితులకు నష్టపరిహారాన్ని సకాలంలో అందించాలన్నారు. ప్రభుత్వ భూములు, సరిహద్దు రాళ్ల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వేగవంతమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలోని ఆర్‌డిఓలు, సర్వే శాఖ అధికారులు, తహశీల్దార్లు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలి :రాయదుర్గం సీఐ దేవానంద్?

రాయదుర్గం తెలుగుకలం ప్రతినిధి : రాబోయే స్థానిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడటంలో ప్రజలందరూ పోలీసు శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని రాయదుర్గం సీఐ దేవానంద్ విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం పట్టణంలోని 1వ వార్డులో గురువారం నిర్వహించిన ప్రత్యేక అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని స్థానికులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును ఎవరి ప్రభావానికీ లోనుకాకుండా, నిర్భయంగా మరియు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. సమాజానికి మేలు చేసే సమర్థుడైన అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు.?ఎన్నికల సమయంలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటే



వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ఆయన స్పష్టం చేశారు. అత్యవసర సహాయం కోసం 100 నెంబర్‌కు గానీ, లేదా సీఐ ఫోన్ నెంబర్ (9440901869), ఎస్సై ఫోన్ నెంబర్ (9440110925) లకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా సరే భయపడకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి కలవచ్చని, శాంతిభద్రతల పరిరక్షణకు మరియు ప్రజల రక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ దేవానంద్ పిల్లల పెంపకం మరియు క్రమశిక్షణపై తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. చిన్న వయసులోనే పిల్లలు మద్యం, మత్తు పదార్థాలు మరియు ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా తల్లిదండ్రులు కఠినమైన క్రమశిక్షణతో పెంచాల్సిన బాధ్యత ఉందన్నారు. టీవీలు, సినిమాలు, సోషల్ మీడియా ప్రభావాలకు లోనవకుండా పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. చిన్నతనంలోనే ప్రేమ వ్యవహారాలు, బాల్య వివాహాలు వంటి తప్పుడు మార్గాల్లో పిల్లలు వెళ్లకుండా వారిని సన్మార్గంలో నడిపించాలని స్పష్టం చేశారు. చట్టరీత్యా నేరమైన బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదని, కుటుంబం బాగుంటేనే ఊరు బాగుంటుందని ఉద్ఘాటించారు. ?అలాగే, రాయదుర్గంలో నూతనంగా ప్రారంభించిన ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ సేవల గురించి ఆయన ప్రజలకు వివరించారు. కుటుంబ సమస్యలు, భార్యాభర్తల మధ్య వచ్చే చిన్న చిన్న వివాదాలను కోర్టులు, పోలీస్ స్టేషన్ల వరకు వెళ్లకుండా శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి ఈ కేంద్రం ఎంతో తోడ్పడుతుందని చెప్పారు. ప్రజలెవరూ ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుండి గుత్తి ఆర్ఎస్ లో 105వ హజరత్ మహబూబ్ సుబహాని నిషాన్-ఎ-ఉరుసు మహోత్సవాలు

గుత్తి తెలుగుకలం ప్రతినిధి : అనంతపురం జిల్లా గుత్తి ఆర్.యస్. లోని నాలగడ్డ వీధిలో 105వ హజరత్ మహబూబ్ సుబహాని నిషాన్ ఎ ఉరుసు మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.



ఈ ఉరును ఉత్సవాలకు సంబంధించిన వివరాలను నిర్వాహకులు వెల్లడించారు.ఉత్సవాల వివరాలు: × అక్టోబర్ 9, 2026 (శుక్రవారం): 'గంధము' కార్యక్రమం జరుగుతుంది. ఆ రోజు రాత్రి 7:00 గంటల నుండి 9:00 గంటల వరకు హజరత్ గౌస్–ఎ–పాక్ ఆసార్ ఎ ముబారక్ ముజారేపాక్ ఛాదర్ ప్రదర్శన ఉంటుంది. అనంతరం రాత్రి 9:30 గంటలకు హుజూర్ షేర్ రబ్బాని అల్హాజ్ ముఫ్తీ సయ్యద్ గౌహర్ రబ్బాని సాహెబ్ వారిచే 'బయాన్' (ధార్మిక ఉపన్యాసం) నిర్వహించబడుతుంది. × అక్టోబర్ 10, 2026 (శనివారం): ప్రధాన 'ఉరుసు' మహోత్సవం నిర్వహించబడుతుంది. రాత్రి 10:00 గంటలకు ఘనంగా కవ్వాలి పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలలో పంజాబ్ కు చెందిన అర్షఫ్ ఉ అయాన్ కవ్వాల్ ఉ పార్టీ మరియు ముంబాయికి చెందిన తౌసీఫ్ జునైది కవ్వాల్ ఉ పార్టీ వారు పాల్గొంటారు. × అక్టోబర్ 11, 2026 (ఆదివారం): 'జియారత్' కార్యక్రమంతో ఉత్సవాలు ముగుస్తాయి.ఈ ఉరుసు మహోత్సవాలకు భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు ఆహ్వానిస్తున్నారు.

గుత్తి మండలంలో పోలీస్ పహారా : సమస్యాత్మక ప్రాంతాల్లో 'నాకాబంది', ఫ్లాట్ పెట్రోలింగ్ నిర్బంధ తనిఖీలు!





గుత్తి తెలుగుకలం ప్రతినిధి : రాబోయే ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా గుత్తి మండలం మరియు గుత్తి టౌన్ వ్యాప్తంగా ఖాకీ బలగాలు రంగంలోకి దిగాయి. అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, గుంతకల్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గుత్తి సీఐ రామారావు, ఎస్సైలు సురేష్, అమీర్ ఖాన్ మరియు ప్రత్యేక బలగాలు (స్పెషల్ ఫోర్స్) కలసి మండల వ్యాప్తంగా భారీ నాకాబందీ, తనిఖీ కార్యక్రమాలు నిర్వహించాయి. సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన తొండపాడు, జక్కలచెరువు గ్రామాలతో పాటు గుత్తి టౌన్‌లోని ఎస్సీ కాలనీ, బండ గేరి, కోట ఏరియా, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో పోలీసు బలగాలు విస్తృతంగా ఫ్లాట్ పెట్రోలింగ్ చేపట్టాయి. ఈ తనిఖీల్లో భాగంగా అనుమానితుల, రౌడీషీటర్ల నివాసాలను క్షుణ్ణంగా సోదా చేశారు. ఎలాంటి పత్రాలు లేకుండా అనుమానాస్పదంగా కనిపించిన రెండు మోటార్ వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించిన అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికలు సామరస్యపూర్వకంగా, ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ గొడవలను ప్రోత్సహించినా లేదా పాల్గొన్నా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని గుత్తి ఎస్ఐ తీవ్రంగా హెచ్చరించారు.

నార్పల మండల స్పెషల్ ఆఫీసర్‌గా ఎం.భారతి బాధ్యతలు స్వీకరణ

నార్పల,అక్టోబర్ 08: –(తెలుగు కలం న్యూస్):–నార్పల మండల సీడీపీఓగా విధులు నిర్వహిస్తున్న ఎం. భారతి గురువారం నార్పల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మమతా దేవి,డిప్యూటీ ఎంపిడిఓ శ్యామల,ఏఓ శేషానందరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు కార్యాలయ సిబ్బంది ఆమెకు శాలవ కప్పి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఎం భారతి మాట్లాడుతూ మండల అభివృద్ధి,ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కృషి చేస్తానని ఎం.భారతి తెలిపారు.

జర్నలిస్టు అవార్డులకు దరఖాస్తులు అక్టోబర్ 15 వ తేదీ వరకు గడువు పొడిగింపు

నంద్యాల (తెలుగు కలం) అక్టోబర్ 08:–జర్నలిస్టుల ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం2025 ఉత్తమ జర్నలిస్టు అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం ? 12 విభాగాల్లో పురస్కారాలురూ.2 లక్షల నుంచి రూ.1 లక్ష వరకు నగదు పురస్కారాలు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ జర్నలిజం రంగంలో విశేష సేవలందిస్తూ, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పాత్రికేయులను ప్రోత్సహించి, వారి సేవలను గుర్తించి గౌరవించేందుకు 2025 సంవత్సరానికి 12 విభాగాల్లో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అవార్డులకు అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఆయా విభాగాలకు చెందిన జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు.ముందు తెలిపిన విధంగా సెప్టెంబర్ 28 లోగా ఉన్న గడువును 2026 అక్టోబర్ 15 వ తేదీ కి పొడిగించడం జరిగింది. అర్హత కలిగిన జర్నలిస్టులు తమ దరఖాస్తులను 2026 అక్టోబర్ 15 వ తేదీ సాయంత్రం 5.00 గంటలలోగా కింది చిరునామాకు పంపాలి.డైరెక్టర్,నమాచార పౌరసంబంధాల శాఖ,2వ అంతస్తు, ఎన్టీఆర్ పరిపాలన భవనం,పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్,విజయవాడ ? 520013.కమిటీ విచక్షణాధికారంతో ఎంపిక చేసే పురస్కారాలుకింది మూడు పురస్కారాలకు జర్నలిస్టుల నుంచి ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించకుండా, ఎంపిక కమిటీ తన విచక్షణాధికారంతో పురస్కార గ్రహీతలను ఎంపిక చేస్తుంది.1. వి.ఆర్. నార్ల జీవిత సాఫల్య పురస్కారం2. కొక్కు అహోబలరావు ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు3. మద్దూరి అన్నపూర్ణయ్య పేరిట రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా వార్తాపత్రికల సంపాదకులకు అందించే అవార్డుదరఖాస్తుల ఆధారంగా కమిటీ ఎంపిక చేసే అవార్డులు1. కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు ఉత్తమ జర్నలిస్టు అవార్డునగదు పురస్కారం: రూ.2 లక్షలుఅర్హతలు:జర్నలిజం వృత్తిలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పూర్తికాలపు జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న పేరొందిన తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్ కోసం ఆంధ్రప్రదేశ్‌లో లేదా రాష్ట్రం వెలుపల పనిచేస్తున్న జర్నలిస్టులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.2. ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డులుగ్రామీణ జర్నలిజంలో విశేష ప్రతిభ కనబరిచిన ముగ్గురు జర్నలిస్టులకు ప్రముఖ పాత్రికేయుల పేర్లతో మూడు అవార్డులు అందజేస్తారు.–ఖాసా సుబ్బారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు– ముట్నూరి కృష్ణారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు– మద్దుకూరి చంద్రశేఖరరావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డుఒక్కో అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్షఅర్హతలు:ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో గ్రామీణ ప్రాంతాల్లో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగిన పాత్రికేయులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గ్రామీణ రిపోర్టింగ్‌లో విశేష అనుభవం గడించిన మాజీ జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.3. సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డునగదు పురస్కారం: రూ.1 లక్షఅర్హతలు:రాష్ట్రంలో వెలువడే తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్‌లో పనిచేస్తున్న మహిళా రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.4. ఉత్తమ కార్టూనిస్టు అవార్డునగదు పురస్కారం: రూ.1 లక్షఅర్హతలు:ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో పనిచేస్తున్న కార్టూనిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.5. అబుల్ కలాం ఆజాద్ ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డునగదు పురస్కారం: రూ.1 లక్షఅర్హతలు:ఉర్దూ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేస్తూ కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఉర్దూ జర్నలిజానికి అందించిన సేవలు, గ్రామీణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై చేసిన రిపోర్టింగ్, మొత్తం వృత్తిపరమైన పనితీరును ప్రామాణికంగా తీసుకుని అవార్డు గ్రహీతను ఎంపిక చేస్తారు.6. ఉత్తమ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అవార్డునగదు పురస్కారం: రూ.1 లక్షఅర్హతలు:కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఆంధ్రప్రదేశ్‌లో ప్రసారమయ్యే ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లలో పనిచేస్తున్న జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. దూరదర్శన్, రేడియోలో పనిచేస్తున్న జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.7. ఉత్తమ వీడియో జర్నలిస్టు అవార్డునగదు పురస్కారం: రూ.1 లక్షఅర్హతలు:కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లలో పనిచేస్తున్న వీడియో జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు.దరఖాస్తు విధానం ? ముఖ్య నిబంధనలు× జర్నలిస్టులు తాము పనిచేస్తున్న సంస్థ, ఉద్యోగ వివరాలు, తమ అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలతో వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవాలి.× దరఖాస్తుతో పాటు కనీసం 5 వ్యాసాలు, వార్తా కథనాలు, ఫొటోలు, కార్టూన్లు లేదా వీడియో క్లిప్పింగ్స్ జతచేయాలి. అవి 2025 క్యాలెండర్ సంవత్సరంలో (01–01–2025 నుంచి 31–12–2025 వరకు) ప్రచురితమైనవి/ప్రసారమైనవి అయి ఉండాలి.× వ్యాసాలు, వార్తా కథనాలు తదితర ఆర్టికల్స్‌ను ఫొటోకాపీల రూపంలో కూడా దాఖలు చేయవచ్చు.× అవార్డు గ్రహీతల ఎంపికకు సంబంధించి ఎంపిక కమిటీదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు అనుమతించబడవు.× ఏదైనా విభాగంలో తగిన సంఖ్యలో లేదా తగిన ప్రమాణాలతో దరఖాస్తులు అందలేదని కమిటీ భావించినట్లయితే, సంబంధిత అవార్డును ప్రకటించకుండా నిలిపివేసే అధికారం ఎంపిక కమిటీకి ఉంటుంది.× ఉత్తమ జర్నలిస్టు పురస్కారాలకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర నిబంధనలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలోని మీడియా రిలేషన్స్ వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చు: (https://mediarelations.ap.gov.in/media)

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

ఇద్దరు టీడీపీ ఎమ్మెల్యేలపై చంద్రబాబు సీరియస్



విజయవాడ, అక్టోబరు 8, టీడీపీ అధిష్టానం ఇద్దరు ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తిరువూరులో టీడీపీ నేతల మధ్య వివాదం, దెందులూరులో టోల్ ప్లాజా ఘటనలపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆరా తీశారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ బాలకోటయ్య మధ్య వివాదంపై చర్చించారు. కొలికపూడి బాలకోటయ్య నుంచి వివరాలు, వివరణ కోరారు. ఇటు చింతమనేని నుంచి టోల్‌ప్లాజా ఘటనపై వివరణ తీసుకున్నారు.ఏపీలో టీడీపీ నేతల వరుస వివాదాలపై అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది.. ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటుగా మరో నేతను పిలిచి వివరణ తీసుకుంది. మరోసారి ఇలాంటివి జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించింది. కొద్దిరోజులుగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు , ఏపీ సామాజిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ పోతుల బాలకోటయ్యల మధ్య వివాదం రేగింది. కొలికపూడి శ్రీనివాసరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై దాడి చేశారని.. ఆయనపై చర్యలు తీసుకోవాలని బాలకోటయ్య అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. దమ్ముంటే తాను టీచర్‌పై దాడి చేశానని నిరూపించాలని.. లేకపోతే బాలకోటయ్య కార్యాలయం వద్ద ఆందోళన చేస్తానని కొలికపూడి కౌంటర్ ఇచ్చారు. కొద్దిరోజులుగా ఇద్దరు నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు.ఇద్దరు నేతలపై టీడీపీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి నష్టం చేసేలా వ్యవహరిస్తు?న్నారని.. ఇద్దరిని పిలిచి మాట్లాడాలని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆదేశించింది. ఆయన బాలకోటయ్యను, కొలికపూడి శ్రీనివాసరావును పిలిచి మాట్లాడారు. ఇటీవల జరిగిన పరిణామాలపై ఇద్దరు నేతల నుంచి విడివిడిగా వివరణ తీసుకున్నారు. ఇద్దరి కారణంగా కొత్త తలనొప్పులు వస్తున్నాయని.. ఇలాంటి వ్యవహారశైలం మంచిది కాదని పల్లా హెచ్చరించారు. ఇలాంటి వాటిని పార్టీ సహించదని తేల్చి చెప్పారు.. పార్టీకి నష్టం చేసేలా వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. ఒకవేళ నేతల మధ్య ఏవైనా సమస్యలు ఉంటే అంతర్గతంగా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అవన్నీ మానేసి ఇలా పదే, పదే రచ్చకెక్కడం సరికాదన్నారు.కొలికపూడి, బాలకోటయ్య వివాదంతో పాటుగా మూడు రోజుల క్రితం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌పైనా కొన్ని ఆరోపణలు వచ్చాయి. వెదురుపావులైరు టోల్‌ప్లాజా దగ్గర టిప్పర్ల డ్రైవర్లు టోల్ ఛార్జీలు చెల్లించకుండా కొద్దిసేపు హంగామా చేశారు. ఈ టిప్పర్లు చింతమనేని ప్రభాకర్‌వి అంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ అంశం వివాదం కావడంతో అధిష్టానం ఆరా తీసింది. వివరణ ఇవ్వాలంటూ చింతమనేనిని ఆదేశించగా.. ఆయన పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి వివరణ ఇచ్చారు. టోల్‌ప్లాజా దగ్గర టిప్పర్లకు తనకు సంబంధం లేదని.. అవి తనవి కాదని, డ్రైవర్లతో కూడా సంబంధం లేదని చింతమనేని వివరణ ఇచ్చారు. తనకు సంబంధం లేని వివాదంలోకి లాగుతున్నారని పల్లాతో చెప్పారు. వ్య క్తిగత విమర్శలు, పరస్పర ఆరోపణలకు దూరంగా ఉంటూ పార్టీ క్రమశిక్షణ, ఐక్యతను కాపాడాలని నేతలకు పల్లా సూచించారు. టీడీపీ అధిష్టానం ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు వివాదాలకు దూరంగా ఉండాలని పదే, పదే హెచ్చరిస్తోంది.. అయినా సరే నేతలు ఇటీవల కాలంలో వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు.

నెల్లూరు మేయర్ అభ్యర్థి ఖరారు...

నెల్లూరు, అక్టోబరు 8, ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరానికి సంబంధించి అధికారిక నోటిఫికేషన్, రిజర్వేషన్ల ప్రక్రియ ఇంకా కొలిక్కి రాకముందే.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ ఆనం విజయ్‌కుమార్ రెడ్డి పేరును పార్టీ తరఫున అధికారికంగా ఖరారు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వైసీపీ ప్రకటించిన మొట్టమొదటి మేయర్ అభ్యర్థి ఆనమే.అనం కుటుంబంలో చాలా కాలం క్రితమే చీలిక వచ్చింది. ఆనం విజయ్ కుమార్ రెడ్డితో ఇతర సోదరులకు సంబంధాల్లేవు. విజయ్‌కుమార్ రెడ్డి చాలాకాలంగా పార్టీలోనే కొనసాగుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల వేళ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీలోకి ఫిరాయించడంతో, నెల్లూరు రూరల్ బాధ్యతలను జగన్ ఆయనకే అప్పగించారు. అటు ఆనం విజయ్‌కుమార్ రెడ్డి సతీమణి అరుణమ్మ గతంలో నెల్లూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. ఆనం కుటుంబానికి నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాత పరిచయాలు, బలమైన క్యాడర్ బలం కార్పొరేషన్ పోరులో పార్టీకి ఉపయోగపడుతుందన్న లెక్కలతోనే జగన్ ఈ ముందస్తు ప్రకటన చేసినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.నెల్లూరు వైసీపీలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఆదాల ప్రభాకర్ రెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి వర్గాల మధ్య సమన్వయం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్ ఎవరి వాదన వినకుండా ఆనం విజయ్ కుమార్ ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల నగరంలోని ఇతర వర్గాల ఆశావహులు, ద్వితీయ శ్రేణి నేతలు ఏ మేరకు సహకరిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. టీడీపీ తరపున నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ, రూరల్‌లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు ఎమ్మెల్యేలుగా చక్రం తిప్పుతూ క్షేత్రస్థాయిలో తిరుగులేని పట్టు సాధించారు. ధికార పక్షాన్ని ఎదుర్కోవడానికి అవసరమైన ఆర్థిక, అంగబలాన్ని సమకూర్చుకోవడం వైసీపీకి పెను సవాలే. అంతర్గత గ్రూపు విభేదాలను చక్కదిద్దకుండా, రిజర్వేషన్లు తేలకుండానే ముందస్తుగా విసిరిన ఈ మేయర్ పాచికతో జగన్ పార్టీ కేడర్‌ను ఎన్నికల సమరానికి సిద్ధం చేయగలరా లేక అసంతృప్తుల రూపంలో కొత్త తలనొప్పులు కొనితెచ్చుకున్నారా అన్నది వేచి చూడాలి.

100 శాతం స్ట్రైక్ రేట్ లక్ష్యం

విజయవాడ అక్టోబరు 8, ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే వ్యూహాత్మక ఫోకస్ పెట్టారు. 2024 సార్వత్రిక ఎన్నికల నాటి సీట్ల సర్దుబాటు ఫార్ములాను కాకుండా, క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ బలాన్ని బట్టి మెరుగైన స్థానాలు సాధించడమే లక్ష్యంగా ఆయన అడుగులు వేస్తున్నారు. ఒకవేళ లైట్ గా తీసుకుంటే ఈ ఎన్నికలు సరే.. వచ్చే శాసనసభ ఎన్నికల్లో జనసేన భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. పవన్ కల్యాణ్ నాయకత్వాని స్థానిక సంస్థల ఎన్నికలు ఒక పరీక్ష అని చెప్పాలి. ఎందుకంటే ఆయనను నమ్మి పన్నెండేళ్ల నుంచి నడిచిన వారు నేడు కూడా పదవులు పొందకపోతే ఇక రాజకీయాల్లో కొనసాగకపోవచ్చు. వారిలో నైరాశ్యం నిండుకుంటే ఆ ప్రభావం జనసేనపైనే ఎక్కువ ప్రభావం పడుతుంది. ఇప్పటికే పవన్ కల్యాణ్ తన సొంత సామాజికవర్గమైన కాపులకు ఒకింత దూరంగా వ్యవహరిస్తున్నారు. ఇక మిగిలింది పార్టీ కార్యకర్తలు. అభిమానులు. ఆయన అభిమానులు పదవులను ఆశించరు. కానీ పార్టీ నేతలు మాత్రం పదవుల కోసమే ఇంతకాలం ఓపిగ్గా వేచి ఉన్నారు. ఇప్పటికే కొందరు ఓపెన్ అయిపోతున్నారు. తమకు సీటు రాకుంటే ఇండిపెండెంట్ గా పోటీ చేస్తామని హెచ్చరిస్తున్నారు.. అందుకే పవన్ కల్యాణ్ నిన్న చంద్రబాబు తో సుదీర్ఘంగా చర్చించారు. పన్నెండేళ్ల నుంచి కష్టపడిన కార్యకర్తలకు ఏదో ఒక పదవి దక్కాలని పవన్ కల్యాణ్ కూడా ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికల సన్నద్ధతలో భాగంగా పవన్ కళ్యాణ్ అండ్ టీమ్ తీసుకుంటున్న నిర్ణయాలు ఒకింత కటువుగానే ఉంటాయన్న అభిప్రాయం పార్టీ నేతల్లో నెలకొంది. ఆ అభిప్రాయాన్ని నెలకొల్పింది పవన్ కల్యాణ్ మాత్రమే. ఈసారి రాజీ పడబోమని, గెలిచే స్థానాల్లో ఖచ్చితంగా పోటీ చేస్తామని, అవసరమైతే స్నేహపూర్వక పోటీకి దిగుతామని చెప్పి వారికి ఒక ఉప్పందించినట్లయింది. దీంతో తమకు సీటు రాకపోయినా పోటీ చేయవచ్చన్న భావన ఎక్కువ మంది జనసేన నేతల్లో ఉంది. టీడీపీ స్థానిక నాయకత్వం ఎలాగూ ఒప్పుకోదు. ఆ సమయంలో తాము బరిలోకి దిగి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే తమ బలం ఏంటో చూపించాలని చాలా మంది ద్వితీయ శ్రేణి నేతలు భావిస్తున్నారు. ఇందుకోసం తమ అనుచరులు, సన్నిహితులతో సమావేశాలు కూడా ఏర్పాటు చేసుకుంటున్నారు. పవన్ కల్యాణ్ చెప్పిన తర్వాతే ఇలాంటి సమావేశాలు ఎక్కువవుతున్నాయి. . నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి మధ్య సీట్ల సర్దుబాటు, మేయర్ అభ్యర్థుల ఎంపిక, మరియు సమన్వయ కమిటీల ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చించారు. 100 శాతం విజయాలే లక్ష్యంగా ఏ ఒక్క స్థానం కూడా ప్రతిపక్షాల ఖాతాలోకి వెళ్లకుండా పక్కా వ్యూహంతో ముందుకు సాగాలని ఇరు నేతలు నిర్ణయించారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం పవన్ కళ్యాణ్ ఇప్పటికే ప్రత్యేకంగా సమన్వయ కమిటీలను ప్రకటించారు. అంతేకాకుండా, క్షేత్రస్థాయిలో పార్టీకి సరికొత్త జోష్ ఇచ్చేందుకు వీలుగా పాత పార్లమెంట్ కమిటీలను రద్దు చేసి, నిరంతరం ప్రజల్లో ఉండే యాక్టివ్ లీడర్లతో నూతన కమిటీలను పునర్వ్యవస్థీకరిస్తున్నారు.గత ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని నిలబడిన గ్రౌండ్ లెవల్ కార్యకర్తలకు, వీరమహిళలకు స్థానిక ఎన్నికల ద్వారా తగిన గుర్తింపు, రాజకీయ అవకాశాలు కల్పించడమే పవన్ కళ్యాణ్ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన సీట్ల ఫార్ములా కాకుండా, ఆయా నియోజకవర్గాల్లో జనసేనకు ఉన్న సంస్థాగత బలాన్ని బట్టి సీట్లు డిమాండ్ చేయాలని పార్టీ నేతలకు సూచించారు.అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే స్థానిక ఎన్నికల్లో కూడా జనసేన పోటీ చేసే ప్రతి స్థానంలోనూ విజయకేతనం ఎగరేసేలా శ్రేణులను సన్నద్ధం చేస్తున్నారు. మరి చివరకు పవన్ ఈ ఎన్నికల సర్దుబాటులో ఎంత మేరకు సక్సెస్ అవుతారో చూడాల్సి ఉంది.

హస్తం ముందే చేతులు ఎత్తేసిందా..

కడప, అక్టోబరు 8, ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయాలనే అనుకుంటోంది. కానీ ఇంత వరకూ దానికి సంబంధించి కార్యాచరణ ను మాత్రం సిద్ధం చేయడం లేదు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాల్లోనూ ఒంటరిగా లేదా కలసి వచ్చే భాగస్వామ్య పక్షాలతో కలిసి గానీ పోటీ చేయాలనే బలమైన ఉద్దేశంతో పార్టీ ఉంది. కానీ క్షేత్రస్థాయిలో నేతల పర్యటనలు లేవు. ఆంధ్రప్రదేశ్ చీఫ్ వైఎస్ షర్మిల కూడా పెద్దగా స్థానిక సంస్థల ఎన్నికలను పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. ఇప్పటికే కూటమిలోని మూడు ప్రధాన పార్టీలు, వైసీపీలు వరసగా నేతలతో సమావేశాలు పెడుతూ అభ్యర్థుల ఎంపికతో పాటు ప్రచారం, సమన్వయం వంటి అంశాలపై చర్చిస్తున్నారు. కాని కాంగ్రెస్ పార్టీ మాత్రం క్షేత్ర స్థాయిలో సమావేశాలు పెట్టిన దాఖలాలు కనిపించడం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా నిలబడితేనే కనీసం ఓటు బ్యాంకు పెంచుకోవడానికి వీలవుతుంది. అప్పటికప్పుడు బీ ఫారంలు పంపిణీ చేసినంత మాత్రాన వారు పర్మినెంట్ నేతలు కారు. అభ్యర్థుల ఎంపికలోనూ జాగ్రత్తలు పాటించాలి.మ్యాప్‌లు చూడండి. కానీ ఇప్పుడు మాత్రం ఏపీ కాంగ్రెస్ లో ఆ ఛాయలే కనిపించడం లేదు. వైఎస్ షర్మిల తన ఇంట్లో జరిగే శుభకార్యం విషయంలో బిజీగా ఉన్నారు. మిగిలిన సీనియర్ నేతలయినా పట్టించుకుని నియోజకవర్గాల్లో పర్యటిస్తూ కొందరు నేతలను కలిసే ప్రయత్నమూ చేయకపోవడం ఈ అనుమానాలకు తావిస్తుంది. అసలు పోటీ చేయాలంటే కేవలం బీ ఫారం ఉంటే సరిపోదు. అందుకు సరైన అభ్యర్థి ఉండాలి. ఎన్నికల సమయంలో ప్రచారానికి వెళ్లినా అది వర్క్ అవుట్ కాదు. పట్టున్న నేతలు స్థానికంగా ఎవరినో గుర్తించి వారికి టిక్కెట్ ఇస్తామని చెప్పి రంగంలోకి దించాలి. ఇప్పుడు ఆలస్యం చేసే ఉన్న కొద్ది మంది నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లే ప్రమాదాలు కూడా ఉన్నాయి. అసలే కాంగ్రెస్ కు ఆంధ్రప్రదేశ్ లో ఓటు బ్యాంకు తక్కువగా ఉంది. ఇటువంటి సమయంలో ఇలాంటి చర్యలతో పార్టీ పరిస్థితి మరింత దిగజారే అవకాశముందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ పి.వి. మోహన్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ కార్యవర్గ, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశాల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల స్థానాల్లో పోటీ చేయాలని అధికారికంగా తీర్మానించారు. కేవలం తీర్మానం చేస్తే సరిపోదు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలి. తామున్నామంటూ ద్వితీయ శ్రేణినేతలకు భరోసా ఇవ్వాలి. ఎన్నికల నిర్వహణ కోసం ప్రతీ జిల్లాలో మాజీ డీసీసీ అధ్యక్షులు, పీఏసీ సభ్యులు, సీనియర్ నాయకులతో కూడిన జిల్లా ఎన్నికల కమిటీలను కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తోంది. బీజేపీ, అధికార ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా ఉన్న శక్తులను ఏకం చేసేందుకు, 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాలు మరియు ఇతర భావసారూప్యత గల సంస్థలతో పొత్తులపై చర్చలు జరిపేందుకు ముగ్గురు సభ్యుల కమిటీని కూడా నియమించారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీకి కొత్త ఊపు తీసుకురావాలని, తద్వారా రాష్ట్రంలో తమ ఉనికిని గట్టిగా చాటుకోవాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది.కాబట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కేవలం పోటీ చేయడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా అన్ని సీట్లలోనూ అభ్యర్థులను నిలబెట్టాలనే పక్కా ప్రణాళికతో కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. కానీ కనీసం పోటీ ఇచ్చే నేతలను ఎంపిక చేయడమే కాంగ్రెస్ కు అసలైన సవాల్.

కాసులు కురిపిస్తున్న మొగలి పువ్వులు

శ్రీకాకుళం అక్టోబరు 8, కాకుళం జిల్లాలో రైతులు వినూత్నంగా మొగలి సాగు చేస్తున్నారు. మొగలి మొక్కల్ని నాటి పుష్పాలతో లాభాలు పొందుతున్నారు. మొగలి పుష్పాల నుంచి తీసిన ఆయిల్‌తో భారీగా ఆదాయం వస్తోంది. మొగలి పువ్వుల నుంచి తీసిన ఆయిల్ లీటర్ రూ.2.50 లక్షలు పలుకుతోంది.. సీజన్‌లో అంతకుమించి కూడా డిమాండ్ ఉంటోంది. ఈ ఆయిల్‌ను ఇతర రాష్ట్రాలు, విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు.మొగలి పువ్వుల గురించి మనం వినే ఉంటాం.. కొంతమంది ఇళ్ల దగ్గర ఈ మొగలి చెట్లను పెంచుతుంటారు. రైతులు పొలాలు, కాలువ గట్లపై కూడా పెంచుతారు. తీర ప్రాంతాల్లో ఉండే భూములకు ఈ మొగలి చెట్లు ఎత్తుగా, దట్టంగా పెరిగి రక్షణ గోడగా నిలుస్తాయి. అలాంటి మొగలి చెట్లు శ్రీకాకుళం జిల్లాలో రైతులకు ఆదాయాన్ని తెస్తున్నాయి.. పలు మండలాల్లో దాదాపు 6 వేల హెక్టార్లలో మొగలిని సాగు చేస్తున్నారు. ఈ మొగలి పువ్వుల్ని ఎగుమతి చేసి ఆదాయాన్ని పొందుతున్నారు. ఇక్కడి నుంచి మొగలి పువ్వులు విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు.ఒక్క కొమ్మ నాటితే ఏడాదిలోగా పిలకలువేస్తూ కంచెగా మారుతుంది. అలాగే ఈ చెట్లకు తెగుళ్లు కూడా రావు.. చుక్కనీరూ అవసరం లేదు. ఏడాదిలో ఒక్కో మొగలి చెట్టు నుంచి నాలుగు నెలల పాటు వెయ్యి పూల వరకు వస్తాయి. మొగలి పువ్వును రైతులు దాదాపు రూ.14 నుంచి 16 వరకు విక్రయిస్తున్నారు. అదే సీజన్‌లో అయితే ఈ ధర ఎక్కువగా ఉంటుంది. జులై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో ఈ పూలకు డిమాండ్ ఉంటుంది. అంతేకాదు శ్రీకాకుళం జిల్లాలో ఈ మొగలి పువ్వుల నుంచి అత్తరు తయారు చేసే పరిశ్రమలు కూడా ఉన్నాయి. అక్కడ ఇత్తడి పాత్రల్లో ఈ మొగలి పువ్వులను వేసి వేడి చేస్తారు.. అనంతరం అందులో నుంచి వచ్చే ఆవిరినిమరో పాత్రలోకి వెళ్లేలా చూస్తారు. అక్కడ చల్లబడిన నూనెను మరో పాత్రలో నిల్వ చేస్తారు.ఈ నూనె సీజన్‌ను బట్టి లీటర్ రూ.2.50 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు పలుకుతుంది. శ్రీకాకుళం జిల్లా నుంచి ఈ నూనెను చైనా, రష్యా, అమెరికా వంటి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారు. కాన్పూర్, భువనేశ్వర్, జైపూర్, కోల్‌కతా వ్యాపారులు కూడా ఈ ద్రావణాన్ని కొనుగోలు చేస్తారు. ఈ ద్రావణం ఒక లీటరు సేకరించాలంటే.. దాదాపు 20వేల మొగలి పువ్వులు కావాలి. ఈ ద్రావణాన్ని కాస్మెటిక్స్, ఔషధాల్లో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అంతేకాదు కీళ్ల సంబంధిత వాత నొప్పులు తగ్గిస్తుందని చెబుతుంటారు. ఈ మొగలి పువ్వల నుంచి తీసే ద్రావణాన్ని ఒడిశాలోని అగర్‌బత్తీల తయారీకి కూడా పంపిస్తుంటారు. ఈ మొగలి సాగు కూడా వ్యవసాయ అనుబంధంగా ఉందని.. తమకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తే బావుంటుందని రైతులు కోరుతున్నారు.వాస్తవానికి సముద్ర తీర ప్రాంతాలతో పాటుగా కొబ్బరి, జీడిమామిడి తోటలకు రైతులు కంచెలా ఈ మొగలి మొక్కల్ని పెంచుతుంటారు. పొలం గట్లపై, కాలవ గట్లపై కనిపించే ఈ మొగలి చెట్లు ఇప్పుడు రైతులకు ఆదాయాన్ని తీసుకొచ్చేవిగా మారాయి. కొంతమంది రైతులు కొబ్బరి తోటలతో నష్టాలు వచ్చాయని.. వాటిని తొలగించి మొగలి మొక్కల్ని నాటుతున్నారు. ఈ పుష్పాల ద్వారా ఆదాయాన్ని పొందుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో రైతులు మాత్రమే కాదు మరికొన్ని చోట్ల కూడా కొంతమంది మొగలి సాగుకు సిద్ధమవుతున్నారు.



కేంద్రనిధులతో పకడ్బందీగా గ్రామీణం

విజయవాడ, అక్టోబరు 8,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన శాఖలో పట్టు పెంచుకున్నారు. వరసగా కేంద్ర నిధులను తెచ్చి కొంత ప్రజల్లోనూ గ్రిప్ పెంచుకుంటున్నారు. పాలనాపరమైన విజయాలు మరియు నిర్ణయాల్లో ఆయన ప్రత్యేక అధికారి మరియు కీలక బృందం ఎంతో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. పవన్ కళ్యాణ్ తన శాఖల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంలో మరియు ప్రజా సమస్యలకు వేగంగా స్పందించడంలో ఈ అధికారుల పాత్ర కీలకంగా మారింది. పవన్ కళ్యాణ్ తాను ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కీలకమైన గ్రామీణ, పంచాయతీరాజ్ శాఖలను తీసుకున్నారు. అటవీ శాఖను అడిగి మరీ తన వద్ద ఉంచుకున్నారు. దీంతో పాటు కేరళ క్యాడర్ కు చెందిన కృష్ణ చైతన్యను తన ఓఎస్డీగా నియమించుకున్నారు. కేరళ కేడర్‌కు చెందిన యువ ఐఏఎస్ అధికారి కృష్ణ తేజ పవన్ కళ్యాణ్ ఓఎస్డీగా నియమితులయ్యారు. ఆయన వాస్తవంగా ఏపీ వాసి కావడంతో పని మరింత నులువయింది.మ్యాప్‌లు చూడండి కేరళ వరదల సమయంలో సమర్థవంతంగా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్న కృష్ణ తేజ, పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి వంటి కీలక శాఖల వ్యూహాలను రూపొందించడంలో, క్షేత్రస్థాయిలో వాటిని సమర్థవంతంగా అమలు చేయడంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నారు. గ్రామాలకు రక్షిత మంచినీటితో పాటు రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో పవన్ కు చేదోడు వాదోడుగా ఉంటూ ఒక విధంగా ఆయనకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను రాష్ట్రానికి రప్పించడంలో ప్రధాన పాత్ర పోషించారు. జల్ జీవన్ మిషన్ తో పాటు గిరిజన గ్రామాలకు రహదారులను నిర్మించడంతో పాటు పంచాయతీలక నిధులను కేటాయిస్తూ పవన్ కళ్యాణ్ గ్రామాల్లో పట్టు పెంచుకునేందుకు ఈ రకమైన సలహాలు ఉపయోగపడ్డాయనే చెప్పాలి. సమర్థవంతులైన అధికారులను గుర్తించి మరీ పవన్ కళ్యాణ్ తన పేషీలోకి, తన శాఖల పరిధిలోకి తీసుకున్నారు. అవినీతి మచ్చలేని అధికారులను రప్పించుకున్న పవన్ కళ్యాణ్ తమ శాఖ ద్వారా చేపడుతున్న పనులు ప్రజామోదం పొందేలా చూసుకోగలుగుతున్నారు. అందులో పంచాయతీరాజ్ ఈ ఎన్ సీ కూడా ఒకరంటున్నారుఇక గతంలో కడప, ధర్మవరం ప్రాంతాల్లో ఆర్డీఓగా పనిచేసిన అనుభవజ్ఞుడైన అధికారి మధుసూదన్ కూడా పవన్ కళ్యాణ్ టీంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకోవడం, పరిపాలనాపరమైన లోటుపాట్లు లేకుండా చూసుకోవడంలో ఈయన కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అడవులు మరియు పర్యావరణ శాఖలకు సంబంధించిన ఫైళ్లను నిశితంగా పరిశీలించి, పారదర్శకమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఈ బృందం సహాయపడుతోంది.క్షేత్రస్థాయి నుండి వచ్చే ప్రజల వినతులను వేగంగా పరిశీలించి, వాటికి తక్షణ పరిష్కారాలు చూపేలా యంత్రాంగాన్ని నడిపించడంలో వీరి వ్యూహాలు పవన్‌కు బాగా కలిసివచ్చాయి. పవన్ కళ్యాణ్ రాజకీయ దార్శనికతకు, అనుభవజ్ఞులైన ఐఏఎస్ మరియు ప్రభుత్వ అధికారుల పరిపాలనా నైపుణ్యం తోడవడంతో ప్రభుత్వంలో మరియు ప్రజల్లో జనసేన అధినేత గ్రాఫ్ మరింతగా పెరిగింది. మొత్తంగా చెప్పాలంటే, పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యూహాలకు ఈ అధికారుల వరిపాలనా సామర్థ్యం తోడవడంతో డివ్యూటీ సీఎంగా ఆయన విజయవంతమైన ప్రస్థానంలో ఓఎస్డీల పాత్ర అత్యంత కీలకంగా మారింది

తూర్పుగోదావరి జిల్లాలో పెద్దపులి కలకలం..

గోపాలపురం నియోజకవర్గంలో హై అలర్ట్

తూర్పుగోదావరి , గోపాలపురం నియోజకవర్గంలో పెద్దపులి సంచారం ప్రజలను వణికిస్తోంది. దేవరపల్లి మండలం గౌరీపట్నంలోని మేరీమాత చర్చి వెనుక గల క్వారీ ప్రాంతంలో పులి తిరుగుతున్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు.× సీతానగరం నుంచి మొదలైన ఈ పులి సంచారం తాళ్లపూడి, గోపాలపురం మీదుగా ఇప్పుడు దేవరపల్లి పరిధిలోకి చేరింది. దీంతో స్థానికుల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. క్వారీల ప్రాంతంలో పనిచేసే వారు ఎవరూ ఒంటరిగా పనులకు వెళ్లవద్దని, అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పులిని పట్టుకునేందుకు అధికారులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

తెలుగుకలం TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

ఖాళీ కడుపుతో ఈ జ్యూస్ తాగితే చాలు.. మీ ఇమ్యూనిటీ రెట్టింపు పక్కా..!



ఖాళీ కడుపుతో ఉసిరి జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఉసిరిలో అనేక ఆరోగ్యకరమైన గుణాలు ఉన్నాయి. దీనిలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ , ఇతర ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఉసిరి జ్యూస్‌ను ఖాళీ కడుపుతో తీసుకోవడం ద్వారా అవి శరీరానికి సమర్థంగా అందుతాయి. క్రింద ఉసిరి జ్యూస్ తాగి కలిగే ముఖ్య ప్రయోజనాలను చూద్దాం: రోగనిరోధక శక్తిని పెంచుతుంది: ఉసిరిలో విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల, ఇది రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది , ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. రోజూ ఉదయం తాగడం వల్ల వ్యాధులపై శరీరం సమర్థంగా పోరాడగలదు. "తాటి తేగల గురించి ఈ విషయాలు తెలిస్తే తప్పక తింటారు!" జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: ఉసిరిలో ఫైబర్ సమృద్ధిగా ఉండటం వల్ల మలబద్ధకాన్ని నివారిస్తుంది. గ్యాస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల జీవక్రియను ప్రేరేపిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: ఉసిరి జ్యూస్ మేటబాలిజంను మెరుగుపరుస్తుంది. శరీరంలోని కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది , ఆకలిని నియంత్రిస్తుంది, దీని ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. చర్మం , జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: ఉసిరిలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటంతో, చర్మ కాంతివంతంగా మారుతుంది. ఇది ముడతలు, మొటిమలు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి సహాయపడతాయి. జనీబీ "ంఃఅ జ్యూస్ తీసుకోండి... ఆగకుండా పరిగెత్తుతారు!" రక్త శుద్ధి: ఉసిరి జ్యూస్ రక్తాన్ని శుద్ధి చేస్తుంది. ఇది హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచి, ఆరోగ్యకరమైన రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది. అంతే కాకుండా ఉసిరి జ్యూస్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ముఖ్యంగా మధుమేహ రోగులకు చాలా ప్రయోజనకరం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: ఉసిరి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఉసిరి జ్యూస్ వ్యాధి నిరోధక గుణాలు కలిగి ఉండటం వల్ల, నొప్పులు తగ్గుతాయి మరియు శరీరానికి శక్తి వస్తుంది. ఎలా తీసుకోవాలి: ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు ఉసిరి జ్యూస్ తాగవచ్చు. తాజా ఉసిరికాయలను ఉపయోగించి జ్యూస్ తయారు చేసుకోవచ్చు లేదా మార్కెట్లో లభించే ఉసిరి జ్యూస్‌ను కూడా ఉపయోగించవచ్చు. రుచి కోసం కొద్దిగా తేనె లేదా అల్లం జోడించవచ్చు. ఖాళీ కడుపుతో తాగేటప్పుడు మోతాదును ఎక్కువ చేయకుండా జాగ్రత్తపడాలి. కొన్ని సందర్భాల్లో ఒంటికి తగలకపోతే వైద్యుడి సలహా తీసుకోవడం మంచిది

లొట్టలేసుకుంటూ పీనట్ బటర్ తింటున్నారా?

పీనట్ బటర్ అనేది ఆరోగ్యకరమైన , పోషకవంతమైన ఆహార పదార్థంగా గుర్తించబడింది. దీనిని చాలా మంది తమ రోజువారీ ఆహారంలో చేర్చుకుని ఆస్వాధిస్తారు. ఇది రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా మంచిదని చెబుతారు. అయితే, దీని ప్రయోజనాలు, ఉపయోగాలు, పరిమితులను బట్టి ఇది ఆరోగ్యానికి ఎంతమాత్రం మంచిదో నిర్ణయించవచ్చు. ఇది ప్రోటీన్, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలతో నిండిన ఆహార పదార్థం. కానీ నిజంగా పీనట్ బటర్ ఆరోగ్యానికి ఎంతవరకు మంచిది, దానిలో ఏం ఉంటుంది, దీని గురించి మనం తెలుసుకుందాం.. పీనట్ బటర్‌లో ఏముంటుంది? పీనట్ బటర్‌లో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. ప్రోటీన్ మన శరీరానికి ఎంతో అవసరం. ఇది కండరాల నిర్మాణానికి, శరీరాన్ని చురుగ్గా ఉంచడానికి సహాయపడుతుంది. పీనట్ బటర్‌లో మన శరీరానికి అవసరమైన మోనోసాచురేటెడ్ , పాలీఅన్‌సాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఈ కొవ్వులు గుండె ఆరోగ్యానికి మంచివి. పీనట్ బటర్‌లో విటమిన్ ఇ, విటమిన్ ఃఽ3, మెగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీనిలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది , మలబద్ధకం నివారిస్తుంది. అంతే కాకుండా పీనట్ బటర్‌లో కేలరీలు అధికంగా ఉంటాయి. కాబట్టి దీన్ని మితంగా తీసుకోవడం మంచిది. "ప్రతి రోజూ ఉడకబెట్టిన గుడ్లు తింటున్నారా?" పీనట్ బటర్ ఆరోగ్యానికి ఎలా మంచిది? పీనట్ బటర్‌లో ఉండే మంచి కొవ్వులు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది. దీనిలో ఉండే కాల్షియం మరియు విటమిన్ ఆ ఎముకలను బలపరుస్తాయి. పీనట్ బటర్‌లో ఉండే కార్బోహైడ్రేట్లు మరియు ప్రోటీన్ శరీరానికి శక్తిని అందిస్తాయి. దీనిలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం మంచి మూడ్‌కు దోహదపడుతుంది. పీనట్ బటర్ తీసుకునేటప్పుడు జాగ్రత్తలు కొంతమందికి పీనట్స్‌కు అలర్జీ ఉంటుంది. వారు పీనట్ బటర్‌ను తీసుకోకూడదు. ఈ బటర్‌లో కేలరీలు అధికంగా ఉండటం వల్ల దీన్ని అధికంగా తీసుకుంటే బరువు పెరగవచ్చు. కొన్ని రకాల పీనట్ బటర్‌లో చక్కెర అధికంగా ఉంటుంది. షుగర్ ఉన్న వారు దీన్ని తీసుకునేటప్పుడు జాగ్రత్త వహించాలి. సీపీ జరిమానా.! రచ్చ చేస్తే చర్యలు తప్పవని వార్నింగ్.! పీనట్ బటర్ ఆరోగ్యానికి మంచిదే కానీ, దీన్ని మితంగా తీసుకోవడం చాలా ముఖ్యం. మీరు ఏదైనా ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నట్లయితే, పీనట్ బటర్ తీసుకునే ముందు మీ డాక్టర్‌ను సంప్రదించండి.



ఉదయం నిద్రలేవగానే ఈ అలవాట్లు మార్చుకోండి.. లేకపోతే తిప్పలే.!!



ఉదయం నిద్ర లేవగానే చేసే కొన్ని పొరపాట్లు మన రోజంతటిని ప్రభావితం చేస్తాయి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనునరించాలంటే, నిద్రలేవగానే కొన్ని ప్రాథమిక తప్పిదాలను నివారించడం అవసరం. వీటిని గమనించి మార్గం సరిదిద్దుకుంటే, శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. రోజంతా నంతోషంగా ఉండగలము. 1. ఫోన్లో ఎక్కువగా టైమ్ గడవడం నిద్రలేవగానే స్మార్ట్‌ఫోన్‌ను చూడటం అనేది సాధారణ అలవాటుగా మారిపోయింది. అయితే, ఇది శరీరానికి, మనసుకు హానికరం. ఫోన్‌లో వార్తలు లేదా సోషల్ మీడియాను చూడడం అనవసర ఆందోళనను కలిగించవచ్చు. ఉదయవు మొదటి గంటలను ప్రశాంతంగా గడపడం శ్రేయస్కరం. ంశ్రీబనీ ళీవజీట "ప్రతి రోజూ ఉడకబెట్టిన గుడ్లు తింటున్నారా?" 2. సడన్‌గా పడక నుండి లేచిపోవడం నడన్‌గా వడక మీద నుండి లేచిపోవడం శరీరానికి ప్రమాదకరం. ఇది రక్తప్రసరణను ప్రభావితం చేయవచ్చు. నిద్రలేవగానే రెండు నిమిషాలు నెమ్మదిగా కూర్చోవడం మంచిది. దీనివల్ల శరీరం మెల్లగా కొత్త రోజు కోసం సన్నద్ధమవుతుంది. 3. బరువు తీసే వనులు చేయడం కొత్తగా నిద్రలేవగానే శరీరం ఇంకా నిద్రావస్థలోనే ఉంటుంది. అప్పుడు శారీరకంగా గట్టిగా పని చేయడం, ముఖ్యంగా ఎక్సర్‌సైజ్‌లు చేయడం శరీరానికి మానసికంగా ఒత్తిడిని కలిగించవచ్చు. మారిన చైతన్య స్థితిని అనుభవించి, కొంత సమయం తర్వాత వ్యాయామం చేయడం ఉత్తమం. ళీవజఃనీఎవనిటవట "జింక్ లోపం ఫెర్టిలిటీ సమస్యకు దారితీస్తుందా?" 4. బరువైన భోజనం తినడం ఉదయం నిద్రలేవగానే కడుపు శుభ్రంగా ఉంటుంది. అప్పుడే అధిక కొవ్వు లేదా గట్టి ఆహారం తినడం జీర్ణక్రియను కష్టతరం చేస్తుంది. మొదట తేలికపాటి గ్లాసు నీరు లేదా తాజా పండ్ల రసం తాగడం శ్రేయస్కరం. 5. నీరు తాగకుండా ఉండడం నిద్రపోయే సమయం మొత్తం శరీరం నీటిలోని తక్కువమోతాదుతో పనిచేస్తుంది. నిద్రలేవగానే నీరు తాగకపోవడం డీహైడ్రేషన్‌ను మరింత పెంచుతుంది. కనీసం ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిని తాగడం శరీరానికి శక్తిని అందిస్తుంది. 6. నెగెటివ్ ఆలోచనలు చేయడం ఉదయం మొదటి ఆలోచనలు మీ మానసిక స్థితిని ప్రభావితం చేస్తాయి. నిద్రలేవగానే నెగెటివ్ ఆలోచనలు చేయడం రోజంతా మానసిక ప్రశాంతతను దెబ్బతీయవచ్చు. దీని బదులు, ధ్యానం చేయడం లేదా పాజిటివ్ ఆలోచనలు చేయడం మంచిది. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ "డార్క్ చాక్లెట్ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందా?" 7. ఎక్కువ సేపు పడుకోవడం నిద్రలేవగానే పొద్దు పొడిచేంతవరకు పడుకోవడం మరింత అలసటను కలిగిస్తుంది. అనవసరంగా ఎక్కువ సేపు పడుకోవడం శరీర చక్రాన్ని దెబ్బతీయవచ్చు. సమయానికి నిద్రలేవడం ఆరోగ్యకరమైన అలవాటుగా మారుతుంది. 8. గాలి పీల్చుకోకపోవడం ఉదయం శుభ్రమైన గాలి శరీరానికి శక్తిని అందిస్తుంది. నిద్రలేవగానే గదిలోనే ఉంటూ గాలి పీల్చుకోకపోవడం శ్వాసకోశ ఆరోగ్యానికి ప్రతికూలం. బహిరంగ గాలిలో పది నిమిషాలు గడపడం ఉత్తమం. 9. రోజుకి ప్లాన్ లేకపోవడం ఉదయాన్నే రోజు మొత్తం చేసే పనుల గురించి ఓపెన్ ఆలోచన చేయకపోవడం టైమ్ మేనేజ్‌మెంట్‌లో సమస్యలను కలిగిస్తుంది. కొంత సమయం కేటాయించి, పనుల జాబితాను తయారు చేసుకోవడం మంచి అలవాటు. ఈ అలవాట్లను మార్చుకోవడం ద్వారా శరీరాన్ని, మనస్సును ఆరోగ్యవంతంగా ఉంచుకోవచ్చు. నిద్రలేవగానే ప్రశాంతతకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా కొత్త రోజును ఉత్తేజంగా ప్రారంభించవచ్చు.

అతిగా నిద్రపోయే వారిలో వచ్చే సమస్యలు ఇవే!

నిద్ర మన శరీరం ఆరోగ్యానికి అవసరమైన ప్రాథమిక అవసరం. సరైన సమయం వరకు నిద్రపోవడం శరీరానికి విశ్రాంతి కల్పించి, శక్తిని పునరుద్ధరిస్తుంది. అయితే అతిగా నిద్రపోతే ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. ప్రతి రోజూ 7-9 గంటల నిద్ర సమర్థవంతమైన శారీరక, మానసిక ఆరోగ్యం కోసం సరిపోతుంది. కానీ దీని మించి ఎక్కువ సమయం నిద్రించడం అనేక సమస్యలకు కారణమవుతుంది. అతిగా నిద్ర వల్ల కలిగే ప్రధాన సమస్యలు: 1. మెదడు పనితీరు తగ్గుదల ఎక్కువ సమయం నిద్రించేవారిలో మెదడు పనితీరు మందగిస్తుంది. ఇది మతిమరుపు, ఏకాగ్రత లోపం వంటి సమస్యలకు దారితీస్తుంది. కొన్నిసార్లు మెదడు విషాదం) గ్రస్తమవుతుంది. "ప్రతి రోజూ ఉడకబెట్టిన గుడ్లు తింటున్నారా?" 2. శరీర బరువు పెరుగుదల అధిక నిద్రతో శారీరక చలనాలు తగ్గిపోతాయి. వ్యాయామం లేకపోవడం, అనవసరమైన నిద్ర సమయం భౌతిక శక్తి వినియోగాన్ని తగ్గించి, బరువు పెరగడం లేదా స్థూలకాయం వంటి సమస్యలు తలెత్తుతాయి. అంతే కాకుండా తలనొప్పి, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, జీర్ణ సమస్యలు వంటి శారీరక సమస్యలు వచ్చే అవకాశం ఉంది. 3. హృదయ సంబంధిత వ్యాధులు ఎక్కువ నిద్రపోవడం గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. దీర్ఘకాలికంగా ఈ అలవాటు గుండె నాడుల పనితీరు తగ్గించి, గుండె జబ్బులకు అవకాశం కల్పిస్తుంది. 4. మెటాబాలిజం సమస్యలు నిద్ర ఎక్కువగా ఉండడం మెటాబాలిజం ప్రక్రియను నెమ్మదింపచేస్తుంది. ఇది డయాబెటిస్ వంటి రోగాలకు కారకమవుతుంది జనీబీ "ఉదయం నిద్రలేవగానే ఈ అలవాట్లు మార్చుకోండి.. లేకపోతే తిప్పలే.!!" 5. మానసిక ఒత్తిడి పెరగడం అతిగా నిద్రపోవడం వలన రోజువారీ పనులు చేయడానికి తగినంత సమయం అందక, మానసిక ఒత్తిడి అధికమవుతుంది. నిరాశ, ఆందోళన సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. 6. జీవనశైలి ప్రభావం అధిక నిద్ర వల్ల జీవనశైలిలో మార్పులు తలెత్తుతాయి. ఇది రోజువారీ కార్యక్రమాలను ప్రభావితం చేస్తుంది. ఎక్కువ సమయం పడుకొని నిద్రించడం వల్ల మెడ, వెన్నుపూస, తల నొప్పులు తలెత్తుతాయి. 7.సంతాన సామర్థ్యం తగ్గుదల అతిగా నిద్రపోవడం వల్ల మహిళల్లో సంతాన సామర్థ్యం తగ్గే అవకాశం ఉంది. అధిక నిద్ర డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. ఒతినెవ "జింక్ లోపం ఫెర్టిలిటీ సమస్యకు దారితీస్తుందా?" అతిగా నిద్రపోయే అలవాటు ఆరోగ్యానికి హానికరం. దీనివల్ల దీర్ఘకాలిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఎక్కువ. కాబట్టి నిద్ర సమయాన్ని నియంత్రణలో ఉంచడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ముఖ్యమని గుర్తించాలి. సరైన నిద్ర సమయాన్ని పాటించడం ముఖ్యం. రోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, లేవడం అలవాటు చేసుకోవాలి. 7-8 గంటల నిద్ర అవసరం. మానసిక ప్రశాంతత కోసం మెడిటేషన్ వంటి చర్యలు చేపట్టడం మంచిది. అతిగా నిద్రిస్తే ఏ కారణాలు ఉండవచ్చో తెలుసుకోవడం కోసం డాక్టర్‌ను సంప్రదించడం ఉత్తమం.



చియా విత్తనాలను మజ్జిగలో కలిపి తీసుకోవచ్చా?

మజ్జిగతో చియా విత్తనాలు ఆరోగ్యానికి ఒక అద్భుతమైన కలయిక. మజ్జిగ , చియా విత్తనాలు రెండూ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన ఆహారాలు. వీటిని కలిపి తీసుకోవడం మీ ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచే అవకాశం ఉంది. ఈ రెండు ఆహారపదార్థాలలో కలిగిన పోషకాల వల్ల శరీరానికి వివిధ రకాల ప్రయోజనాలు అందుతాయి. మజ్జిగ - ఆహారంలోని రత్నం: మజ్జిగ, పాల నుండి తయారు చేయబడే ఈ ఆరోగ్యకరమైన పానీయం, ప్రోబయోటిక్స్‌తో నిండినది. ఇది జీర్ణవ్యవస్థను సమతుల్యం చేస్తుంది, కడుపు సమస్యలను తగ్గిస్తుంది, శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. వేసవి కాలంలో ఇది ఒంటికి చల్లదనాన్ని అందిస్తుంది. ఉదయం నిద్రలేవగానే ఈ అలవాట్లు మార్చుకోండి.. లేకపోతే తిప్పలే.!!" చియా విత్తనాలు - సూపర్ ఫుడ్: చియా విత్తనాలు ప్రోటీన్, ఫైబర్, ఓమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్‌లు, ఖనిజాలతో నిండినవే కాకుండా, శరీరానికి శక్తిని అందించే సూపర్ ఫుడ్‌గా పేరుగాంచాయి. ఇవి నీటిలో నానబెట్టినప్పుడు జెల్ లాంటి ద్రవంగా మారి హైడ్రేషన్‌ను మెరుగుపరచడం, జీర్ణవ్యవస్థకు మేలు చేయడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి. ఆరోగ్య ప్రయోజనాలు: జీర్ణ వ్యవస్థకు మేలు: చియా విత్తనాలు ఫైబర్‌కు మంచి మూలం. ఇవి జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తాయి. మజ్జిగలోని ప్రోబయోటిక్స్ కూడా జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. గుండె ఆరోగ్యం: చియా విత్తనాలు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్‌కు మంచి మూలం. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, రక్తపోటును తగ్గిస్తాయి. మజ్జిగలోని కాల్షియం కూడా గుండె ఆరోగ్యానికి ముఖ్యమైన పోషకం.



తెలుగుకలం TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక



రంజీ ట్రోఫీకి బిహార్ జట్టు ప్రకటన.. వైభవ్ సూర్యవంశీకి దక్కని చోటు

దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీ 2026-27 సీజన్ కోసం అన్ని రాష్ట్రాలు రెడీ అవుతున్నాయి. ఇప్పటికే పలు క్రికెట్ సంఘాలు తమ జట్లను ప్రకటించాయి. తాజాగా బిహార్ క్రికెట్ అసోషియేషన్(బీసీఏ) 17 మంది సభ్యులతో కూడిన తమ జట్టును ప్రకటించింది. అయితే ఇది తొలి రెండు మ్యాచుల కోసమే. బీసీసీఐ నియమించిన పరిశీలకుల ఆధ్వర్యంలో పూర్తి పారదర్శకంగా ఈ జట్టు ఎంపిక జరిగింది. ఈ జట్టులో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి చోటు దక్కలేదు.ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ భారత సీనియర్ జట్టు తరపున బిజీగా ఉన్నాడు. ఈ కారణంతోనే బిహార్ క్రికెట్ అసోషియేషన్ వైభవ్‌ను జట్టులోకి తీసుకోలేదు. గత సీజన్‌లో వైభవ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈసారి అతడు బాధ్యతలను హిమాన్ష సింగ్‌కు అప్పగించారు. అదేవిధంగా మరోసారి బిహార్ జట్టును ముందుండి నడిపించేందుకు ఆల్‌రౌండర్ సకీబుల్ ఘని సిద్ధమయ్యాడు.రంజీ ట్రోఫీ జట్టు కోసం ఆటగాళ్ల ఎంపిక ప్రక్రియను బీసీసీఐ నామినేటెడ్ సెలెక్టర్లైన హర్విందర్ సింగ్, ఎస్.శరత్, అమితాబ్ విజయవర్గియాల పర్యవేక్షణలో నిర్వహించారు. సకీబుల్ ఘని సారథ్యంలోని బిహార్ జట్టు అక్టోబర్ 11న ఉత్తరప్రదేశ్‌తో తమ తొలి మ్యాచ్‌ను ఆడనుంది. కొత్తగా నిర్మించిన 'రాజ్‌గిర్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం' వేదికగా జరగనున్న ఈ పోరు బిహార్ చరిత్రలో ప్రత్యేకంగా నిలవనుంది. ఈ మైదానంలో జరుగుతున్న తొలి రంజీ ట్రోఫీ మ్యాచ్ ఇదే కావడం విశేషం.బిహార్ రంజీ జట్టు:సకీబుల్ ఘని (కెప్టెన్), హిమాన్ష సింగ్ (వైస్ కెప్టెన్), ఆయుష్ లోహరుకా, మంగళ్ మహ్రూర్, నమన్ గౌరవ్, వీయూష్ సింగ్, బిపిన్ కుమార్ సౌరభ్ (వికెట్ కీపర్), శర్మన్ నిగ్రోధ్ (వికెట్ కీపర్), ఆకాశ్ రాజ్, పృథ్వీ రాజ్, ఖలీద్ ఆలం,



సూరజ్ కుమార్ కశ్యప్, షకీబ్ హుస్సేన్, ఎండి ఇజార్, షబ్బీర్ ఖాన్, రాఘవేంద్ర సింగ్, ఆమోద్ యాదవ్.
స్టాండ్‌బై ఆటగాళ్లు:నవాజ్ ఖాన్, మలయ్ రాయ్, దానిష్ ఆలం, తను కుమార్ సింగ్, సచిన్ కుమార్ సింగ్, ప్రశాంత్ కుమార్ సింగ్.
సహాయక సిబ్బంది:ప్రధాన కోచ్: అశుతోశ్ అమన్; సహాయ కోచ్: అశోక్ కుమార్; ఫిజియోథెరపిస్ట్: డా. హేమెందు; శిక్షకుడు: గోపాల్ కుమార్.

ముగిసిన అజిత్ అగార్కర్ పదవి కాలం.. జడేజా పోస్ట్ వైరల్



భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సెలక్షన్ కమిటీ చీఫ్‌గా మాజీ క్రికెటర్ అజిత్ అగార్కర్ పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ నెల 4వ తేదీతో అగార్కర్ పదవీకాలం ముగిసింది. వెంటనే ఖాళీగా ఉన్న సెలక్టర్ పదవి కోసం బీసీసీఐ దరఖాస్తులను ఆహ్వానించింది. కొత్తగా రాబోయే సెలక్టర్‌ని బట్టి తదుపరి చీఫ్ సెలక్టర్ ఎంపిక ఉండబోతోంది. ఈ క్రమంలో భారత సీనియర్ ఆటగాడు రవీంద్ర జడేజా ఆసక్తికర పోస్టు పెట్టాడు. ప్రస్తుతం ఆ పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది.బీసీసీఐ దరఖాస్తుల నోటిఫికేషన్‌కు సంబంధించిన పోస్టును షేర్ చేసిన జడ్డూ . 'ప్రాసెస్ ఏంటి?' అంటూ నవ్వుతూ ఉన్న ఎమోజీని జోడించాడు. దీంతో ఆ పోస్టుకు రవీంద్ర జడేజా ఏమైనా అప్లై చేసుకుంటాడా?పలువురు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. రెండేళ్ల క్రితం అగార్కర్ నాయకత్వంలోని సెలక్షన్ కమిటీ రవీంద్ర జడేజాను కొన్ని వన్డే సిరీస్‌లకు పక్కన పెట్టింది. అప్పుడు వీరిద్దరి మధ్య సంబంధాలు చెడినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే జడేజా తాజా పోస్ట్ ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ ఏడాది ఆరంభంలో స్వదేశంలో జరిగిన ఆఫ్గానిస్థాన్ వన్డేలకు, యూకేలో జరిగిన ఇంగ్లాండ్ వన్డేలకు దూరమైన జడేజా, వెస్టిండీస్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్ సందర్భంగా జట్టులోకి పునరాగమనం చేశాడు. రెండు మ్యాచ్‌ల్లో కలిపి జడేజా 10 ఓవర్లలో 2/75, 0/54 బౌలింగ్ గణాంకాలను నమోదు చేశాడు. 2025 నుంచి ఆడిన తన చివరి 15 వన్డేలలో, జడేజా 10 ఇన్నింగ్స్‌లలో 29.80 సగటుతో 149 పరుగులు చేశాడు. అతని అత్యుత్తమ స్కోరు 32 కాగా, స్ట్రైక్ రేట్ 95కు పైగా ఉంది. ఈ ఆల్‌రౌండర్ 15 మ్యాచ్‌లో 47.93 సగటుతో 14 వికెట్లు మాత్రమే పడగొట్టాడు.

మెస్సికి రొనాల్డో భావోద్వేగ వీడ్కోలు.. 'ఫుట్‌బాల్ చరిత్రలో నీ పేరు శాశ్వతం'

ఫుట్‌బాల్ సూపర్ స్టార్ లియోనెల్ మెస్సి గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తనదైన ఆటతో ఫుట్‌బాల్ ప్రపంచంలో భారీగా ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించాడు. అందరినీ ఆశ్చర్యపరుస్తూ మెస్సి తన అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలికిన సంగతి తెలిసిందే. అయితే అక్టోబర్ 6న బ్యూనస్ ఎయిర్స్‌లోని 'మాన్యుమెంటల్ స్టేడియం' వేదికగా బెనిన్‌తో తన చివరి మ్యాచ్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో మెస్సి సంచలన ప్రదర్శన చేశాడు. ఒక గోల్ కొట్టడంతో పాటు రెండు అసిస్ట్‌లు అందించి జట్టును 3-0 తేడాతో విజేతగా నిలపడంలో కీలక పాత్ర పోషించాడు.మ్యాచ్ ముగిసిన అనంతరం మెస్సి సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగ పోస్ట్ పెట్టాడు. అర్జెంటీనా జెర్సీని ధరించడాన్ని తాను ఇప్పటికే చాలా మిస్ అవుతున్నానని, తన దేశం కోసం ఆడటం ఎల్లప్పుడూ ఒక గొప్ప గౌరవమని తెలిపాడు. మెస్సి చేసిన ఈ పోస్ట్‌కు పోర్చుగల్ స్టార్ ప్లేయర్ క్రిస్టియానో రొనాల్డో స్పందించాడు. 'నా ప్రియమైన లియో.. నీ అద్భుతమైన ప్రదర్శనలతో అర్జెంటీనాను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లావు. ప్రపంచ ఫుట్‌బాల్ చరిత్రలో నీ పేరు శాశ్వతంగా నిలిచిపోతుంది. నువ్వు సాధించిన విజయాలకు అభినందనలు' అని రొనాల్డో ప్రశంసల వర్షం కురిపించాడు.మైదానంలో ప్రత్యర్థులుగా పోటీపడే వీరిద్దరూ, బయట మంచి స్నేహితులుగా ఉండటం అభిమానులను ఎంతో ఆకట్టుకుంటోంది. అంతర్జాతీయ వేదికపై వీరిద్దరూ రెండుసార్లు ఒకరినొకరు ఎదుర్కొని, చెరొక విజయాన్ని అందుకున్నారు. మెస్సి సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో అద్భుత విజయాలు ఉన్నాయి. అతడి సారథ్యంలో అర్జెంటీనా జట్టు ఖతార్ వేదికగా జరిగిన ఫిఫా వరల్డ్ కప్2022లో విజేతగా, 2026 ప్రపంచ కప్‌లో రన్నరప్‌గా నిలిచింది. అంతేకాకుడా 2021, 2024లో రెండు కోపా అమెరికా టైటిళ్లను కూడా మెస్సి గెలుచుకున్నాడు.



పంజాబ్ కింగ్స్ జట్టుకు ఇద్దరు కోచ్‌లు బై

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2027 సీజన్ కోసం కోచ్ వేటను ఫ్రాంచైజీలు ముమ్మరం చేశాయి. ఇప్పటికే సిఎస్‌కె, ఢిల్లీ క్యాపిటల్స్ తమ కోచ్‌లను నియమించుకున్నాయి. తాజాగా పంజాబ్ కింగ్స్‌కు ఇద్దరు కోచ్‌లు వీడ్కోలు పలికారు. దీంతో కొత్త కోచ్‌ల కోసం ఆ ఫ్రాంచైజీ వేట ప్రారంభిమభించింది. ఈ జట్టుకు రికీ పాంటింగ్ ప్రధాన కోచ్‌గా ఉన్న జేమ్స్ హోప్స్ ఇప్పుడు జట్టును వీడారు. గతేడాది సాయిరాజ్ బహుతులే వెళ్లిపోయిన విషయం తెలిసిందే. ఇప్పుడు ప్రస్తుతం అతడు భారత జట్టుకు బౌలింగ్ కోచ్‌గా ఉన్నాడు.ఇదిలా ఉండగా.. వచ్చే ఐపిఎల్ సీజన్ నాటికి జట్టులో భారీ మార్పులు చేసేందకు పంజాబ్ కింగ్స్ చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ జట్టు సారథి శ్రేయస్ అయ్యర్‌ను ముంబై ఇండియన్స్ తీసుకుని సారథ్యం అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. రికీ పాంటింగ్ కూడా జట్టును వీడతాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి.



పంజాబ్ కింగ్స్‌కు బిగ్ షాక్.. ఇద్దరు కోచ్‌లు రాజీనామా



2027 సీజన్ కు సంబంధించి ఐపీఎల్ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఐపీఎల్ జట్లలో ఒకటైన పంజాబ్ కింగ్స్‌కు భారీ షాక్ తగిలింది. ఆ జట్టు ఫీల్డింగ్ కోచ్ బ్రాడ్ హాడిన్ (ఆస్ట్రేలియా), ఫాస్ట్ బౌలింగ్ కోచ్ జేమ్స్ హోప్స్ (ఆస్ట్రేలియా) తమ పదవులకు రాజీనామా చేశారు. వీరిద్దరికి బిగ్ బాష్ లీగ్ (ఃఒఒ)లో కొత్త బాధ్యతలు లభించినట్లు సమాచారం. ఆ కారణంతోనే పంజాబ్ కింగ్స్ జట్టులో తమ పదవులకు రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.పంజాబ్ కింగ్స్ జట్టుకు ప్రధాన కోచ్‌గా ఆస్ట్రేలియాకు చెందిన రికీ పాంటింగ్ ఉన్నసంగతి తెలిసిందే. పాంటింగ్, హాడిన్, హోప్స్ వృత్తిపరంగా అత్యంత సన్నిహితులు. ముఖ్యంగా హోప్స్, పాంటింగ్ బెస్ట్ ఫ్రెండ్స్ అని క్రీడా వర్గాల్లో టాక్. పాంటింగ్ ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి పంజాబ్ కింగ్స్‌లోకి వచ్చిన సమయంలోనే హోప్స్‌ను కూడా తనతో పాటు తెచ్చుకున్నాడు.దీని బట్టి వాళ్లిద్దరీ సానిహిత్య సంబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అలానే హాడిన్ గతంలో పంజాబ్ కింగ్స్‌కు కోచ్‌గా ఉన్న ట్రెవర్ బేలిస్ హయాం నుంచి కొనసాగుతున్నాడు.మరోవైపు స్పిన్ బౌలింగ్ కోచ్ సాయిరాజ్ బహుతులే కూడా ఇప్పటికే పంజాబ్ కింగ్స్‌ను వీడాడు. ఆ వెంటనే గౌతమ్ గంభీర్ ఆధ్వర్యంలోని భారత జట్టు సపోర్ట్ స్టాఫ్‌లో స్పిన్ బౌలింగ్ కోచ్‌గా బహుతులే చేరాడు. కోచింగ్ బృందంలో కీలక వ్యక్తులు వైదొలగడంతో పంజాబ్ కింగ్స్ కొత్త వారి కోసం వేటసాగిస్తోంది. ఈ బాధ్యతను ప్రధాన కోచ్ పాంటింగ్‌కే అప్పగించినట్లు తెలుస్తోంది. అయితే పాంటింగ్ కూడా పంజాబ్ జట్టును వీడుతాడని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. మొత్తంగా పంజాబ్ కింగ్స్ జట్టులో జరుగుతున్న పరిణామాలు అందరిలో ఆసక్తిరేపుతున్నాయి. 2027 సీజన్ ప్రారంభమయ్యే నాటికి పంజాబ్ జట్టు స్వరూపం ఎలా ఉండబోతుందా అని క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

కోహ్లీ ఔటైతే తినాలనిపించేది కాదు.. నానా పటేకర్ త్రోబ్యాక్ వీడియో వైరల్!



బాలీవుడ్ సీనియర్ నటుడు నానా పటేకర్ కన్నుమూసిన సంగతి తెలిసిందే. 75 ఏళ్ల వయసున్న ఆయన గోవాలోని తన నివాసంలో ఇవాళ(గురువారం) వేకువజామున గుండెపోటుకు గురై మరణించారు. నానా పటేకర్ అకస్మాత్తుగా అచేతనంగా పడిపోవడంతో కుటుంబ సభ్యులు, సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించే యత్నం చేశారు. పరీక్షించిన వైద్యులు.. ఆయన మరణించినట్లు ధ్రువీకరించారు. దీంతో సినీ ఇండస్ట్రీలో విషాద ఛాయాలు అలుముకున్నాయి. ఇది ఇలా ఉంటే.. టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీపై తనకు ఉన్న అభిమానాన్ని వ్యక్తం చేస్తూ గతంలో నానా పటేకర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్నాయి.ఆ వీడియోలో పటేకర్ మాట్లాడుతూ.. ' నా ఫేవరెట్ క్రికెటర్ విరాట్ కోహ్లీ. అతడు త్వరగా ఔటైతే.. ఆ రోజు నాకు భోజనం చేయాలని అనిపించదు' అని తెలిపారు. కోహ్లీ అతిపెద్ద మద్దతుదారుని కోల్పోయాడని ఈ వీడియో చూసిన నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. 'నానా పటేకర్ సార్.. మిమ్మల్ని మిస్ అవుతున్నాము.మీ అత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాము' అని విరాట్ అభిమానులు సంతాపం తెలియజేస్తున్నారు.నానా పటేకర్‌కు పలువురు క్రికెటర్ల నివాళ్లర్పించారు. సోషల్ మీడియా ద్వారా కోహ్లీ తన సంతాపం వ్యక్తం చేస్తూ.. భారతీయ సినిమాకు పటేకర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. 'భారతీయ సినిమాకు చెందిన నిజమైన దిగ్గజం నానా పటేకర్. ఆయన ప్రతిభ, నటన వారసత్వం తరతరాల పాటు నిలిచి ఉంటాయి. నానా పటేకర్ జీ.. మీ ఆత్మకు శాంతి చేకూరాలి. ఓం శాంతి' అని కోహ్లీ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ సంతాపం తెలిపారు. 'నిజంగా ఒక అసాధారణ ప్రతిభావంతుడని, ఆయన చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని ధావన్ పేర్కొన్నారు. అలానే భారత మాజీ బ్యాటర్ అజింక్య రహానే కూడా పటేకర్ కు నివాళులర్పించారు. 'నానా పటేకర్ గారు నిజంగా ఒక అద్భుతమైన నటుడు. ఆయన నటన తరతరాలకు స్ఫూర్తినిచ్చి, వినోదాన్ని పంచింది. ఆయన మరణవార్త విని చాలా బాధపడ్డాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను' అని రహానే అన్నారు.

హర్మన్ ప్రీత్ కౌర్ బాటలో శ్రీలంక కెప్టెన్ ధనంజయ

స్పోర్ట్స్ డెస్క్: భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ తన పదవికి రాజీనామా చేస్తూ అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అకస్మాత్తుగా ఆమె తీసుకున్న ఈ నిర్ణయంతో క్రీడ వర్గాలు విస్మయానికి గురయ్యాయి. తాజాగా పురుషుల విభాగంలో శ్రీలంక టెస్టు క్రికెట్ జట్టు కెప్టెన్ ధనంజయ డి సిల్వ కూడా సంచలన నిర్ణయం తీసుకున్నాడు. నాయకత్వ బాధ్యతల నుంచి తక్షణమే తప్పుకొంటున్నట్లు ప్రకటించాడు.శ్రీలంక సెలక్షన్ కమిటీకి ధనంజయ్ రాసిన లేఖలో పలు అంశాలను పేర్కొన్నాడు. కొత్త తరానికి కెప్టెన్సీ బాధ్యతలు అందజేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయాన్ని తాను మనస్ఫూర్తిగా తీసుకున్నానని ధనంజయ డి సిల్వ వెల్లడించాడు. నాయకుడిగా వైదొలిగినప్పటికీ ఆటగాడిగా మాత్రం జట్టులో కొనసాగుతానని ఈ సందర్భంగా స్పష్టం చేశాడు. ధనంజయ డి సిల్వ నిర్ణయాన్ని శ్రీలంక క్రికెట్ బోర్డు స్వాగతించింది. లంక క్రికెట్ సీఈఓ ఆష్లే డి సిల్వ మాట్లాడుతూ.. 'డి సిల్వ భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటున్నాం. మా టెస్టు జట్టుకు నాయకుడిగా సేవలు అందించినందుకు ధన్యవాదాలు' అని పేర్కొన్నాడు.1991లో కొలంబోలో జన్మించిన డి సిల్వ 2015లో శ్రీలంక తరపున అంతర్జాతీయ క్రికెట్లో అడుగుపెట్టాడు. ఇప్పటి వరకు 69 టెస్టులు, 93 వన్డేలు, 48 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ధనంజయ టెస్టుల్లో 4431, వన్డేల్లో 1924, టీ20లలలో 890 పరుగులు సాధించాడు. అదే విధంగా.. టెస్టులో 43, వన్డేల్లో 48, టీ20ల్లో 17 వికెట్లు పడగొట్టాడు ఈ రైటార్మ్ ఆఫ్ బ్రేక్ స్పిన్నర్. డి సిల్వ 2024 జనవరిలో దిముత్ కరుణరత్నె నుంచి శ్రీలంక టెస్టు కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. మొత్తంగా 18 మ్యాచ్‌లలో సారథిగా వ్యవహరించి.. ఏడు టెస్టుల్లో జట్టును గెలిపించాడు. కెప్టెన్‌గా 1130 పరుగులు సాధించడంతో పాటు.. 44.44 బౌలింగ్ సగటుతో 9 వికెట్లు సాధించాడు. కాగా చివరిగా.. టీమిండియాతో ఈ ఏడాది జూలై- ఆగష్టులో జరిగిన టెస్టు సిరీస్ సందర్భంగా ధనంజయ డి సిల్వ లంక కెప్టెన్‌గా వ్యవహరించాడు.





అక్టోబర్ 15న 'జైలర్ 2'



సూపర్‌స్టార్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'జైలర్ 2' సినిమా మరో పది రోజుల్లో థియేటర్లలోకి రానుంది. రజనీకాంత్ కథానాయకుడిగా దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కిస్తున్న మూవీ ఇది. బ్లాక్ బస్టర్ 'జైలర్' సీక్వెల్ గా రూపొందుతోంది. దసరా కానుకగా అక్టోబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై భారీ అంచనాలు క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ ట్రైలర్ ను లాంచ్ చేశారు.'జైలర్' కథ ఎక్కడ ముగిసిందో అక్కడి నుంచే 'జైలర్ 2' కథ ప్రారంభం అవుతుంది. మొదటి భాగానికి మించి ఉండేలా, భారీ స్థాయిలో స్టార్ కాస్టింగ్ తో ఈ సీక్వెల్ రూపొందించారు. ఇందులో టైగర్ ముత్తువేల్ పాండియన్ గా రజనీకాంత్ తిరిగొచ్చారు. ఆయన భార్యగా రమ్యకృష్ణ, కోడలిగా మిర్నా కనిపించారు. మిథున్ చక్రవర్తి, విద్యాబాలన్, ఎస్జే సూర్య, సూరజ్ వెంజరమూడు, అన్నా రాజన్, యోగిబాబు, జతిన్ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మోహన్ లాల్, శివ రాజ్ కుమార్, హృతిక్ రోషన్, విజయ్ సేతుపతి, జాకీ ష్రాఫ్ స్పెషల్ క్యామియో రోల్స్ చేశారు. సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్ తో 'జైలర్ 2' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుధ్ సంగీతం సమకూర్చగా.. విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ నిర్వహించారు. నిర్మల్ ఎడిటింగ్ చేశారు. సితార ఎంటర్టైన్మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తోంది.

అక్టోబర్ 9న హనుమాన్ అంశ్ తెలుగు ట్రైలర్

చిన్న సినిమాగా వచ్చి బాక్సాఫీస్ వద్ద హిస్టరీ క్రియేట్ చేసిన చిత్రం ' హనుమాన్ అంశ్ '. కేవలం రూ.2కోట్లతో తీసిన హనుమాన్ అంశ్ హిందీలో రూ.400 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి సంచలనం సృష్టించింది. ఇప్పుడీ సినిమా తెలుగు ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయింది. అక్టోబర్ 9న థియేటర్లలో రిలీజ్ కానుంది. ప్రచారంలో భాగంగా తాజాగా తెలుగు ట్రైలర్ రిలీజ్ అయింది.ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలి బాబా జీవితం ఆధారంగా 'హనుమాన్ అంశ్' సినిమా తెరకెక్కింది. ఇందులో శోభిత్ శ్రీవాత్సవ ప్రధాన పాత్ర పోషించారు. చందన్ ఆనంద్, పూర్ణిమ తివారి ఇతర కీలక పాత్రల్లో నటించారు. విశాల్ చతుర్వేది దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని త్రివిక్రమ్ శ్రీనివాస్ తెలుగులో రిలీజ్ చేయాలని భావించారు. కానీ చివరి నిమిషంలో ఆయన వెనక్కి తగ్గడంతో, ఓవర్ సీస్ లో రిలీజ్ చేసిన హోంబలే ఫిల్మ్..ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేయడానికి ముందుకొచ్చింది. హిందీలో ప్రభంజనం సృష్టించిన ఈ సినిమా తెలుగు ప్రేక్షకులను ఏ మేరకు అలరిస్తుందో చూడాలి.



ఆదర్శ కుటుంబం రిలీజ్ వాయిదా..



విక్టరీ వెంకటేష్, శ్రీనిధి శెట్టి, నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, సత్య బ్రహ్మాజీ నటించిన చిత్రం ఆదర్శ కుటుంబం. ఈ సినిమాకు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. హారిక హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్ రాధాకృష్ణ నిర్మించారు. శ్రీమతి మమతా సమర్పించారు. ఈ సినిమా సాంకేతిక విభాగాల వివరాల్లోకి వెళితే.. మ్యూజిక్: ఎస్ తమన్, సినిమాటోగ్రఫి: రవి కే చంద్రన్, ఎడిటర్: నవీన్ నూలీ, ఆర్ట్ డైరెక్టర్: ఏఎస్ ప్రకాశ్, స్టంట్స్: కెవిన్ కుమార్ తమ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా అక్టోబర్ 9వ తేదీన రిలీజ్ కావాల్సి ఉంది. కానీ ఈ సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్టు నిర్మాత నాగవంశీ అధికారికంగా ప్రకటించారు. ఆదర్శ కుటుంబం సినిమా గురించిన సర్‌ప్రైజ్‌లు ఏమీ చెప్పడం లేదు. రాత్రి నుంచి మాపై సోషల్ మీడియాలో వేసుకొంటున్నారు. నాలుగు రోజుల క్రితమే తప్పుకుండా రిలీజ్ అవుతుందని చెప్పాం. కానీ ఆదివారం ఉదయం వరకు 4, లేదా 5 రోజులు ల్యాగ్‌లో ఉన్నాం. అప్పటికీ సినిమా తీసుకు రావొచ్చని అనుకొన్నాం. కానీ ఫ్రైడ్ మార్నింగ్ సినిమా రిలీజ్ అయితే మేము కూడా థియేటర్లోనే చూడాల్సిన పరిస్థితి ఉంది. నిన్న మార్నింగ్ వరకు ఓవర్సీస్ మార్కెట్‌కు కంటెంట్ ఇవ్వలేకపోయాం. అందుకే ఈ సినిమా రిలీజ్ వాయిదా వేయాలని అనుకొంటున్నాం అని నాగవంశీ తెలిపారు. ఈ సినిమాను సేఫ్ ప్రాజెక్టుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ఆ తర్వాత కూడా సినిమా నచ్చుతుందా? లేదా? అనేది వేరే విషయం. ఈ సినిమాలో ఏ ఒక్క సీన్ కూడా వేలెత్తి చూపకుండా, విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అనుకొన్నాం. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు, ధాని వల్ల భయం వల్ల మేము సరైన ప్రాజెక్ట్ ఇవ్వలేకపోతున్నాం అని ఆయన అన్నారు. ఈ సినిమా విషయంలో ముందే జాగ్రత్త పడి ఉంటే.. అక్టోబర్ 9వ తేదీకి వేరే సినిమాలు వచ్చి ఉండేవేమో. అలా చేయలేకపోయినందుకు సారీ. వెంకటేష్ ఫ్యాన్స్ నుంచి పబ్లిసిటీ సరిపోలేదనే ఫిర్యాదు కూడా ఉంది. అలాగే తమన్ బీజీగా ఉండటంతో ట్రైలర్ కూడా రెడీ కాలేదు. నాలుగు రోజుల ముందు సినిమాను వాయిదా వేయడం సరికాదు.

ఈ సినిమా విషయంలో ఏ రిస్క్ చేయకుండా.. మంచి సినిమా చూపించాలనే ప్రయత్నంలో భాగంగా ఈ సినిమాను వాయిదా వేయాలని కాల్ తీసుకొన్నాం అని నాగవంశీ అన్నారు. ఇంకా ఈ సినిమా రిలీజ్ ఎప్పుడనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదు. వెంకటేష్ విదేశాలకు వెళ్లారు. ఆయన వచ్చిన తర్వాత సురేష్ బాబుతో కలిసి ఈ సినిమా రిలీజ్ డేట్ గురించి ఓ నిర్ణయం తీసుకొంటాం. అక్టోబర్ 30 అనే డేట్ విషయంలో ఇంకా ఫిక్స్ కాలేదు అని ఓ ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పారు. సినిమా కంటెంట్ మీద నెగిటివిటీ రాకుండా, క్రిటిక్స్ నుంచి ఎలాంటి ట్రోల్స్ రాకుండా జాగ్రత్తలు తీసుకోన్నాం. తప్పు జరగక ముందే అలాంటివి జరగకుండా చూసుకొంటున్నాం. ఓటీటీ వాళ్లకు కూడా రిలీజ్ డేట్ వాయిదాపై రిక్వెస్ట్ చేశాం. త్వరలోనే వారి నుంచి సలహా తీసుకొంటాం. మా టీమ్ అంతా కలిసి చూసి క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కాకుండా ఉన్నప్పుడే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం అని అన్నారు.

కోట్లు ఖర్చు పెట్టకుండా కోట్ల వ్యూస్..
'పర్ణశాల' నిర్మాత ఓపెన్ స్టేట్‌మెంట్!

సినిమా రిలీజ్ కావాలంటే కోట్ల కొద్దీ డబ్బులు ఖర్చుపెట్టి ప్రమోషన్లు చేయాలి, స్టార్ హీరోలను తిప్పాలి అనుకునే రోజులివి. కానీ, ఒక్క ఐడియాతో పెద్దగా ఖర్చు చేయకుండానే కోట్ల వ్యూస్ సాధించవచ్చని 'పర్ణశాల' టీమ్ నిరూపించింది. ఎస్ఎల్‌టీ ఫిలిమ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రమోషన్ స్ట్రాటజీ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ అరుదైన అనుభవం గురించి నిర్మాత మంచి వెంకట్ స్వయంగా పంచుకున్న విశేషాలు చూద్దాం..ర్ణశాల' సినిమాలోని 'జిమ్ జిమ్ తార' పాటను మేము ముందుగానే రూపొందించుకున్నాం. అయితే అనుకోకుండా మా కళాకారిణి లక్ష్మీదేవి గారు దీన్ని బయట పాడటం, ఆ తర్వాత నెటిజన్లు దీన్ని రీమిక్స్ చేయడం, అలా ఈ సాంగ్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ కావడం జరిగిందంటూ" ఆయన తన ఆనందాన్ని పంచుకున్నారు. సాధారణంగా సినిమా విడుదలైన తర్వాత పాటలు హిట్ అవుతుంటాయి. కానీ, సినిమా అధికారికంగా థియేటర్లలోకి రాకముందే 'జిమ్ జిమ్ తార' పాట జనాల్లోకి ఇంత భారీగా వెళ్తుందని తాము అసలు ఊహించలేదన్నారు నిర్మాత. పెద్ద పెద్ద బడ్జెట్‌లతో పబ్లిసిటీ చేసినా రానంత రీచ్ కేవలం ఈ ఒక్క పాట వల్ల సోషల్ మీడియా ద్వారా ఉచితంగానే సాధ్యమైంది. పాటను ఇంతలా ఆదరించి వైరల్ చేసిన ప్రతి ఒక్క ప్రేక్షకుడికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే పూర్తి లిరికల్ సాంగ్ విడుదల: సోషల్ మీడియాలో ఈ పాటకు వస్తున్న క్రేజ్‌ను చూసి మేకర్స్ కూడా నెక్ట్స్ లెవెల్ ప్లాన్స్ చేస్తున్నారు. త్వరలోనే ఈ 'జిమ్ జిమ్ తార' పూర్తి లిరికల్ వీడియోను అధికారికంగా విడుదల చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమోషన్ల కోసం ప్రత్యేకంగా డబ్బులు ఖర్చు పెట్టాల్సిన పనిలేకుండా, ఒక కంటెంట్ జనాలను దానంతట అదే ఎలా తాకుతుందో ఈ ఘటనే సరికొత్త ఉదాహరణగా నిలిచింది. సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'పర్ణశాల' వై.జి. భరత్ దర్శకత్వంలో మంచి వెంకట్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'పర్ణశాల' సినిమా సస్పెన్స్ థ్రిల్లర్ అంశాలతో రూపొందుతోంది. కేవలం పాటతోనే ఇంత పెద్ద బజ్ క్రియేట్ చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్ల పరంగా ఇప్పటికే సక్సెస్ సాధించిన ఈ సినిమా, థియేటర్లలో ప్రేక్షకులను ఏ స్థాయిలో అలరిస్తుందనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. మొత్తానికి చూస్తే, సినిమా విజయానికి భారీ బడ్జెట్ కంటే ఒక మంచి ఐడియా, బలమైన కంటెంట్ ఉంటే చాలని 'పర్ణశాల' టీమ్ నిరూపించింది. అనుకోకుండా దక్కిన ఈ వైరల్ సక్సెస్‌ను నిర్మాత మంచి వెంకట్ సరిగ్గా క్యాష్ చేసుకునే ప్రయత్నం చేయడం అభినందించదగ్గ విషయం.



నాకు ఎవరూ ఏ గిఫ్ట్ ఇవ్వలేదు



ఐటీ సోదాల నేపథ్యంలో తన పేరును ప్రస్తావించడంపై హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ స్పందించారు. ఆ సోదాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. వాస్తవాలు తెలుసుకుని మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె అన్నారు. ఈ మేరకు ఇన్?స్టాగ్రామ్?లో సుదీర్ఘమైన స్టేట్?మెంట్ రిలీజ్ చేశారు. ఇటీవల జరిగిన ఐటీ సోదాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని రకుల్? ప్రీత్ సింగ్ తెలిపారు. 'నాది ఆర్మీ నేపథ్యం ఉన్న కుటుంబం. నేను ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చాను. బాధ్యతాయుత పౌరురాలిగా 20 ఏళ్ల వయసు నుంచే టాక్స్ కడుతున్నాను. వ్యక్తిగతంగా గానీ, ఏ ఇతర నిర్మాణ సంస్థ తరఫున గాని నేను ఎలాంటి అక్రమ విదేశీ లావాదేవీల్లో పాలుపంచుకోలేదు. దేశ విదేశాల్లో ఎవరి పేరు మీద నాకు బినామీ ఆస్తులు లేవు. నాకు ఎవరూ ఎలాంటి ఆస్తులను గిఫ్ట్?గా ఇవ్వలేదు. అలాంటి కాస్ట్?లీ గిఫ్ట్?లను ఎవరైనా ఇచ్చినా సరే తీసుకోకూడదన్నది నా నియమం' అని రకుల్ ప్రీత్?సింగ్ తనపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కాగా, గతనెల 29న ముంబయిలో ఆమె మామ, నిర్మాత వాసు భగ్నానీ, వనోరమా స్టూడియోస్‌కు సంబంధించిన పలు ప్రాంతాల్లో ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే ఆ సోదాలను తనకు లింక్? చేస్తుండడంపై ఆమె తాజాగా స్పందించడం ప్రస్తుతం హాట్ టాపిక్?గా మారింది.తెలుగుతో పాటు పలు భాషల్లో వరుస సినిమాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్, నిర్మాత జాకీ భగ్నానీని 2024లో వివాహం చేసుకున్నారు. జాకీ భగ్నానీ ప్రముఖ నిర్మాత వాసు భగ్నానీ కుమారుడు. ఇక వాసు భగ్నానీ బాలీవుడ్‌లో ప్రముఖ నిర్మాతగా గుర్తింపు పొందారు. ఆయన కుటుంబానికి చెందిన పూజా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ ద్వారా ఎన్నో సినిమాలు నిర్మించారు. 'హీరో నంబర్ 1', 'బీవీ నంబర్ 1', 'బడే మియా ఛోటే మియా', 'రెహ్నా హై తేరే దిల్ మే' వంటి చిత్రాల నిర్మాణంలో ఆయన భాగస్వామిగా ఉన్నారు. వనోరమా స్టూడియోస్? సంస్థ హిందీ చిత్ర పరిశ్రమలో నిర్మాణం, పంపిణీ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. అజయ్ దేవగణ్ నటించిన 'దృశ్యం' చిత్రాలతో పాటు 'రైడ్', 'మిషన్ రాణిగంజ్' వంటి సినిమాలతో ఆ సంస్థకు సంబంధం ఉంది. ఇటీవల అధికారులు సంస్థకు సంబంధించిన ఆర్థిక పత్రాలు, ప్రాజెక్టులకు వచ్చిన నిధులు, ఖర్చులు, విదేశీ లావాదేవీల వివరాలను పరిశీలించినట్లు సమాచారం. అయితే ఏయే లావాదేవీలపై అనుమానాలు ఉన్నాయనే విషయాన్ని మాత్రం అధికారులు ఇప్పటివరకు అధికారికంగా వెల్లడించలేదు.



రాయదుర్గంలో ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌పై ఘనంగా అవగాహన సదస్సు

రాయదుర్గం తెలుగుకలం ప్రతినిధి : పట్టణంలోని ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ నిర్వహణ, బాధితులకు అందుతున్న సేవలపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. రాయదుర్గం జడ్జి ఎం. రమ్య గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కుటుంబ వివాదాలు, బాధితులకు అందాల్సిన చట్టపరమైన సేవలపై పాల్గొన్న వారికి దిశానిర్దేశం చేశారు. సమాజంలో కుటుంబ సమస్యలు, భార్యాభర్తల మధ్య తలెత్తే విభేదాలు, గృహహింస మరియు బాల్య వివాహాలు వంటి సమస్యల బారిన పడిన బాధితులకు సకాలంలో సహాయం అందించాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా జడ్జి ఎం. రమ్య ఉద్ఘాటించారు. ఇటువంటి సామాజిక రుగ్మతలను అరికట్టడంలో, కుటుంబాలను నిలబెట్టడంలో ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు.చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి : సీఐ దేవానంద్అనంతరం ఐసీడీఎస్ శాఖ సూపర్‌వైజర్లు, సిబ్బందిని ఉద్దేశించి రాయదుర్గం అర్బన్ సీఐ దేవానంద్ మాట్లాడుతూ బాల్య వివాహాలు, గృహహింస వంటి ఘటనలు దృష్టికి వస్తే వెంటనే సంబంధిత అధికారుల సమక్షానికి తీసుకురావాలని సూచించారు. ఐసీడీఎస్ సిబ్బంది గ్రామ స్థాయిలో ఇంటింటికీ తిరిగి ప్రజలకు చట్టాలపై పూర్తి అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు.గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో '100' నంబర్‌కు ఫోన్ చేస్తే పోలీసులు తక్షణమే స్పందించి బాధితులకు రక్షణ కల్పిస్తారని సీఐ దేవానంద్ స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సులో న్యాయవాదులు వసుంధర, రవిచంద్ర, వన్నూరు స్వామిలతో పాటు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ సభ్యులు డి. రామాంజనేయులు, హెడ్మాస్టర్ సత్యనారాయణ, సీనియర్ విలేకరి ఖాజా హుస్సేన్, ఐసీడీఎస్ సిబ్బంది మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



పారిశుద్య కార్మికుల కాళ్లు కడిగిన బిజెపి శ్రేణులు

గోదావరిఖని (తెలుగు కలం) అక్టోబర్:-8ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ లేబర్ సెల్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ తడగొండ నరసయ్య ఆధ్వర్యంలో జనగామ మండలంలో పారిశుధ్య కార్మికులను బీజేపీ శ్రేణులు ఘనంగా సన్మానించి వారితో పాటుగా సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు కార్మికుల కాళ్లు కడిగి వారి పట్ల తమ గౌరవాన్ని, కృతజ్ఞతను చాటుకున్నారు.తెల్లవారుజామునే విధులకు హాజరై గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికుల



సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రమైన పరిసరాల కోసం ఎలాంటి పరిస్థితుల్లోనైనా విధులు నిర్వహిస్తున్న కార్మికుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ...పారిశుధ్య కార్మికులు సమాజ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మన చుట్టూ పరిశుభ్రమైన వాతావరణం ఉండటానికి నిరంతర శ్రమే ప్రధాన కారణమని పేర్కొన్నారు.ఎండ, వాన, చలి అనే తేడా లేకుండా ప్రతిరోజూ ప్రజల కోసం పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్మికుల పట్ల గౌరవాన్ని చాటేందుకు వారి కాళ్లు కడిగి సన్మానించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన సేవాభావం, స్వచ్ఛత, సమాజ సేవ స్ఫూర్తితో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, సమాజం కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్న వివిధ వర్గాలను గుర్తించి గౌరవిస్తున్నామని,శ్రమించే చేతులకు గౌరవం ఇవ్వడమే నిజమైన సేవ అని కందుల సంధ్యారాణి పేర్కొన్నారు.పారిశుధ్య కార్మికుల కష్టాన్ని సమాజం గుర్తించాలని, సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు మరింత దృష్టి సారించాలని ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పేర్కొన్నారు. కార్మికుల సేవలను గౌరవించడం ద్వారా సమాజంలో శ్రమ పట్ల గౌరవ భావన మరింత పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్యలక్ష్మీనగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మచ్చ విశ్వాస్,జిల్లా మహిళా మోర్చా జెనరల్ సెక్రెటరీ సులువ పద్మ బిజెపి పెద్దపల్లి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఎల్తూరి సరిత జిల్లా లేబర్ సెల్ కో కన్వీనర్ ఎల్తురీ రాజయ్య ,కోడూరి రమేష్ ,జనగామ సాగర్, మాదర బోయిన రాకేష్ , కొట్టే నరేష్, జక్కుల బాలు, జక్కుల ప్రవీణ్ – పద్మ,రామగిరి నరేష్,సాతిరి గంగరాజు,బియ్యాల మహేందర్, శిలారపు కళ్యాణ్,జనగామ శివరాం, మీసవికాస్, జనగామ సాగర్, ఇరుగురాళ్ల శివకుమార్, దెబ్బట కమలాకర్, నడిగోట్టు రాజేందర్, అంకరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ టి సి ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ ను భారీ మెజార్టీతో గెలిపించండి



గోదావరిఖని (తెలుగు కలం) అక్టోబర్– 8కాంగ్రెస్ కుతంత్రాలను కార్మిక వర్గం ఓడించాలి సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకట్ రెడ్డిగోదావరిఖని ఆర్ టి సి డిపో ముందు ఈరోజు ఎంప్లాయిస్ యూనియన్,ఎంఐఅ రామగుండం నగర సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్ లా ఆధ్వర్యంలో ఈరోజు ఎంప్లాయిస్ యూనియన్,టీఎంయూఎన్ఎంయు ల కూటమి ముఖ్య నాయకుల తో జరిగిన సమావేశంకి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ..... ఆర్టీసీ కార్మిక వర్గం కాంగ్రెస్ కుతంత్రాలను తిప్పి కొట్టి ఎంప్లాయిస్ యూనియన్ కూటమిని భారీ మెజార్టీతోబస్సు నిచ్చెన గుర్తులను గెలిపించి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని కార్మిక వర్గాన్ని కోరారు. ఆర్టీసీ కార్మికుల భవిష్యత్తు ఆర్టీసీ పరిరక్ష, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కార్మికులకు ఉద్యోగ భద్రత ఎంప్లాయిస్ యూనియన్ తోనే సాధ్యమని, ఆర్టీసీ సనీస్థ పుట్టినప్పుడే ఎంప్లాయిస్ యూనియన్ పుట్టిందని గుర్తు చేశారు. రేపు 9న జరిగే ఆర్టీసీ ఎన్నికలలో ఎంప్లాయిస్ యూనియన్ కూటమి ఐక్యంగా ఉండి అధికార పార్టీ వ్యక్తుల ఎత్తులను చిత్తుచేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. గతంలో కార్మిక వర్గాన్ని అణిచివేయాలని చూసిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కార్మికులు ఓడించారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడిస్తే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్మికునికి అండ ఏఐటిసి జెండా అనే నినాదంతో కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడి నాటు నుంచి నేటి వరకు అనేక హక్కులు సాధించిన ఏఐటీయూసీ కార్మిక వర్గానికి నిరంతరం అందుబాటులో ఉంటుందని పోరాడే వానిదే ఎర్రజెండా అని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టీసీ కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఉండి చైతన్యవంతంతో అప్రమత్తంగా ఉండి అందరిని కలిసి బస్సు నిచ్చెన గుర్తుకు ఓటు వేసే లాగా కృషిచేసి ఎంప్లాయిస్ యూనియన్ ఐక్య కూటమిని రేపు 9న జరిగే ఎన్నికలలో గోదావరిఖనిలో అత్యధిక మెజార్టీతో ఈ డిపో గెలుపొందాలని చాడ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రామగుండం నగర నమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం శనిగరపు చంద్రశేఖర్, కలవేన శంకర్,తాండ్ర సదానందం, కే కనకరాజ్, మార్కాపురి సూర్య, గోశిక మోహన్, గౌతమ్ గోవర్ధన్,కొమ్ము కొమురయ్య, మడ్డి ఎల్లయ్య, రేణికుంట్ల ప్రీతం, తాళ్ల పెల్లి లక్ష్మణ్, తాళ్లపల్లి మల్లయ్య, కోడం స్వామి,చాతర్ల బాబు, గుడికందుల శ్రీనివాస్, టి ఆర్ రెడ్డి, వంగర శ్రీనివాస్, మాతంగి తిరుపతి, యానర్ల తిరుమల,అసాల రమా, గొడిసెల నంబయ్య,షేక్ మసూద్, ఈ శ్రీనివాస్, ఎస్ ఎన్ చారి, డి వెంకటేష్, ఈదునూరి రమేష్, కోడి రాకేష్ బాబు, బేతి అనిల్ కుమార్, డి వెంకటేష్, పి ఆంజనేయులు, ఎస్ రాములు, సంపత్ తదితరులు పాల్గొన్నారు

కణేకల్ మండలంలో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్ : నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సీఐ వెంకటరమణ పిలుపు

కణేకల్ తెలుగుకలం ప్రతినిధి : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కణేకల్ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, కణేకల్ సబ్-ఇన్‌స్పెక్టర్ వై. నాగమధు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కణేకల్ మరియు ఎర్రగుంట గ్రామాల్లో విస్తృతంగా ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. అధికారుల బృందం గ్రామాలు, ప్రధాన వీధుల గుండా ప్రదర్శనగా వెళ్లి స్థానిక ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఎన్నికల వేళ ప్రజల్లో ఉన్న భయాందోళనలను తొలగించి, వారిలో ధైర్యం మరియు భరోసా నింపడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అధికారులు స్పష్టం చేశారు. ?ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో సీఐ వెంకటరమణ మాట్లాడుతూ, ఓటర్లు ఎవరి ఒత్తిళ్లకు లేదా ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, డబ్బులు లేదా ఇతర తాయిలాలకు అమ్ముడుపోకుండా నిజాయితీపరులైన నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఏదైనా వివాదం జరిగినా లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ?కణేకల్ ఎస్సై నాగమధు మాట్లాడుతూ, నేరాల నియంత్రణ మరియు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. అంతేకాకుండా, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు లేదా తప్పుడు వార్తలు షేర్ చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, అలాంటి వారిపై కఠినంగా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు





పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గుమ్మకొండలో వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ఐడీ కార్డుల పంపిణీ



డోన్ (తెలుగు కలం) అక్టోబర్ 08:-డోన్ మండలం గుమ్మకొండ గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఐడీ కార్డులను పంపిణీ చేశారు. పార్టీ శ్రేణులను గ్రామస్థాయిలో మరింత చురుగ్గా పనిచేసేలా చేయడంతో పాటు, పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు ఐడీ కార్డులు ఉపయోగపడతాయని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, వాటిని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు ఐకమత్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గుమ్మకొండ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

పుట్టపర్తి డీఎస్పీని సన్మానించిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు



పుట్టపర్తి: అక్టోబర్ 8 (తెలుగు కలం)శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి డీఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన మాణిక్యరావును ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి లోచర్ల నరసింహులు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శి ఎన్. వెంకటరాముడు, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి ఎడ్లపల్లి రంగప్ప, బీడుపల్లి మారుతి తదితరులు డీఎస్పీ మాణిక్యరావుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ డీఎస్పీ మాణిక్యరావుకు ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

అక్టోబర్14న గోదావరిఖనికి కేటీఆర్ రాక



గోదావరిఖని (తెలుగు కలం):- అక్టోబర్ 8బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి -బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డిపెద్దపల్లి జిల్లా లోగోదావరిఖని: బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అక్టోబర్ 14వ తేదీన గోదావరిఖనికి రానున్నట్లు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తెలిపారు. గోదావరిఖనిలోని జియం కాలనీ గ్రాండ్లో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి కేటీఆర్ హాజరుకానున్నట్లు హరీష్ రెడ్డి పేర్కొన్నారు. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

PRINTED AND PUBLISHED BY : D.NO. 25/714, HAVANNA PET, MARKENDEYA SWAMY TEMPLE, ADONI (TOWN & POST), KURNOOL, ANDHRA PRADESH - 518301.